సంపుటం సంచిక 181 రిజిష్టరునెం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 8—8—1960 బుధవారము

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

6 పేజీలు 7 నయాపైసలు

101283

పాతబేగంపేట స్టేషన్ సమీపంలో కొత్త సచివాలయం

(మా.వి) హైదరాబాద్, ఆగస్టు 2

తేమ్స్‌స్ట్రీట్--హుస్సేన్‌సాగర్ స్టేషన్లమధ్య మునుపు బేగంపేట పేరుతో ఉండిన స్టేషన్ (ఇప్పుడాస్టేషన్ లేదు) సమీపాన గల ఖాళీ స్థలాల్లో కొత్త సచివాలయం నిర్మించబడుతుందనీ ఇందుకు ప్రభుత్వంనిర్ణయం గైకొన్నదనీ నేడు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేఖరులతో ఇష్టాగోష్ఠిలో ధ్రువపరిచారు. సికింద్రాబాద్—హైదరాబాద్ నగరాల హార్దిక లీనీకరణకుయీప్రాంతంలో సచివాలయ నిర్మాణం ఉపకరిస్తుందని ఆయనఅన్నారు. నిర్మాణ వివరాలు, శంకుస్థాపన వ్యవహారాలు ఇంకా నిర్ణయం కాలేదు.

ఆచార్య వినోబాభావే అస్సాం రాష్ట్ర పర్యటన?

ఇందోర్, ఆగస్టు 2

అస్సాంకు పోవాలంటే ఇందోర్ నుండి ఎలా వెళ్లాలి, కాలి నడకన ఎన్నాళ్ళు పడుతుందిఅని ఈవేళ ఆచార్య వినోబాభావే అడిగి తెలుసుకుంటున్నారట. బహుశా ఆయన అస్సాం రాష్ట్రానికి వెళ్ళదలుస్తున్నట్లు ఊహిస్తున్నారు. ఇంతవరకూ ఆయన వర్యటించని రాష్ట్రం ఒక్క అస్సాం మాత్రమే. ఈనెలాఖరుకు తాను ఇందోర్ నుండి వెళ్లిపోతానని నేడు భావే చెప్పారు.

44 కోట్ల అదనపు ఖర్చుతో కేంద్ర సిబ్బందికి కొత్త పేస్కేళ్లు

1959 జులై 1 నుండి వర్తింపు

ఏడాదికి 12 క్యాజువల్ సెలవులు, 16 ప్రభుత్వ సెలవుల ఏర్పాటు

కరవుభృతికై అనిర్ణీతస్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఏటా 44 కోట్ల రూపాయల అదనపుఖర్చుతో మునుపుఉన్న 500 రకాల స్కేళ్ళను 140కి తగ్గిస్తూ కేంద్రప్రభుత్వం రెండో పేకమిషన్ సిఫార్సుల్నిగూర్చి తీసుకున్న కొత్తనిర్ణయాల్ని యీవేళ లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి ప్రకటించారు. వచ్చే ఐదేళ్ళలో యీవేతనాల ఖర్చు 55 కోట్లు అవుతుంది.

మునుపు ప్రకటించిన నిర్ణయాలకు యిప్పటి ప్రకటనకు గల ముఖ్య మార్పు యీకొత్తస్కేళ్ళ అమలు తేదీనిగురించియే. మునుపు యీకొత్త వేతనాలు 1959 నవంబరు 1నుండి అమలు పరచాలని జులై1నుండి నవంబరు 1వరకు ఎక్స్ గ్రేషియ విరాళాన్ని క్రమంగా ప్రావిడెంట్ ఫండ్‌కు కలపాలనీ ప్రభుత్వం నిర్ణయించిఉంది. ఇప్పుడు యీవేతనాలను 1959 జులై 1 నుండే అమలుజరుపడానికి అప్పటి నుండి రావలసిన అదనపు మొత్తాన్ని ఉద్యోగులకు నగదురూపంలో చెల్లించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

పి. ఎఫ్. అకౌంటు

ప్రావిడెంట్ ఫండ్ అకౌంటుకు సంబంధించి జీతాలనుండి కోత 1960 ఏప్రిల్ నుండి వర్తిస్తుంది. రు. 75కన్న తక్కువ బేసిక్ వేతనంకల నాల్గో తరగతి ఉద్యోగులు రు. 4, ఇతర నాల్గోతరగతి ఉద్యోగులు రు. 5 రేటు చొప్పున తదితరఉద్యోగులంతా రూపాయికి 6 న. పై. రేటుచొప్పున ప్రావిడెంట్ ఫండ్ కట్టాలి.

కరువుభృతి సమస్య

ఇక కరువుభృతి విషయంలో మొత్తం 12 నెలలమీద నూనుగోలు ధరలసూచి 115 పాయింట్లపై 10 పాయింట్లుఉంటే కరవుభృతి ఏ విధంగా ఎంత చొప్పున పెంచాలన్నది ప్రభుత్వం ఆలోచించగలదని మాత్రమే నేటి ప్రకటనలో ఉంది.

రెండో పే కమిషన్ సిఫార్సుల్లో కొన్ని ముఖ్యాంశాలు ఇవి:

కేంద్రోద్యోగి కనీస వేతనం రు 80 ఉండాలి (రు 70 బేసిక్, రు 10 కరవుభృతి; దీనివల్ల వేతనం రు 75 నుండి రు 80కి పెరుగుతుందన్న మాట). రు 800 లోపు జీతాల వారికి కరువుభృతి ప్రత్యేకాంశంగా ఉంటుంది. ఎక్కువ జీతాలుగల ఉద్యోగులకిచ్చే మొత్తం అంతా వేతన రూపంలోనే ఉంటుంది కాని కరువుభృతి అంటూ వేరే ఉండదు.

సెలవు దినాలు

క్యాజువల్ సెలవు దినాలు ఏడాదికి 12 అనీ, ప్రభుత్వ సెలవు దినాలు ఏడాదికి 16 అనీ, క్యాజువల్ సెలవు కాలంలో వచ్చే సెలవు దినాలు వారపు ఆఫ్ దినాలు క్యాజువల్ సెలవు లెక్కలో చేర్చబడవనీ కూడా ప్రభుత్వం యిప్పుడు నిర్ణయించినట్లు ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి ప్రకటించారు.

ఏ పదవికైనా స్పెషల్ వేతనమంటూఉంటే అది కూడా పెన్షన్ లెక్కలోకి రాగలదని నేడు ప్రభుత్వం ప్రకటించింది.

రెగ్యులర్ సెలవు ఏ వేతనపు స్కేలులో ఇవ్వాలి, ఓవర్‌టైం అలవెన్సులుండాలా లేదా అన్న విషయాలపై ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తున్నది.

కొత్త పేస్కేళ్ళు

ప్రభుత్వం నేడు ప్రకటించిన కేంద్ర సిబ్బంది స్కేళ్ళు ఎ, బి వర్గాలు గా యీ విధంగా ఉన్నాయి.

ఎకనమిస్టులు, స్టాట్‌స్టేషియన్లు తప్ప మిగిలిన అన్ని క్లాసు 2 స్థాయి ఉద్యోగాలు: (ఎ) 275 25-500-ఇబి-30-650- ఇబి- 30-800, (బి) 350-25-500-30-590- ఇబి-30-800-ఇబి-30-890-35-900.

క్లాసు 3 ఉద్యోగాలు: నాన్ సెక్రటేరియట్ ఆఫీసుల్లో స్టెనోలు- (ఎ) 80-5-120- ఇబి-8-200-10/2-220 (బి) 130-5-160-8-200- ఇబి-8-256- ఇబి-8-280-10-300 సెక్రటేరియట్‌లోను అందు చేర్చబడిన ఆఫీసుల్లోను యు. డి. సిలు- (ఎ) 80-5-120- ఇబి- 8-200-10/2-220 (బి) 130-5-160-8-200- ఇబి- 8-256- ఇబి-8-280-10-300. సెక్రటేరియట్ ఆఫీసుల్లో ఎల్.డి.సిలు- (ఎ) 60-3-81- ఇబి-4-125-5-130 (బి) 110-3-131-4-155- ఇబి- 4-175-5-180, నాన్ సెక్రటేరియట్ ఆఫీసుల్లో ఎల్. డి సిలు- (ఎ) 60-3-81- ఇబి-4-125-5-130 (బి) ఆర్డినరీగ్రేడ్ 110-3-131-4-155- ఇబి-4-175-5-180, సెలక్షన్ గ్రేడ్- 150-5-175-6-205- ఇబి-7-240.

క్లాసు 1 పదవులు: సెక్రటరీ (ఎ) 3 00 (బి) 3000, జాయింట్ సెక్రటరీ (ఎ) 2250 (బి) 2250, డిప్యూటీ సెక్రటరీ (ఎ) 1100-50-1300-60-1600-100-1800 (బి) 1100-50-1300-60-1600-100-1800, అండర్ సెక్రటరీ (ఎ)800-50-1150 (బి)900-50-1200, సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసుకు చెందిన గ్రేడ్ 2 వ్యక్తి సెక్షన్ ఆఫీసరుగా ఉంటే (ఎ) 590-30-800 (బి) 350-25-500-30-590- ఇబి-30-800- ఇబి- 30-890 35-900.

గ్రేడ్ యూనియన్ నాయకుల వ్యాఖ్యలు

ఈ కొత్త స్కేళ్ల ప్రకటనపై గ్రేడ్ యూనియన్ వర్గాల్లో కరవుభృతి విషయమై మాత్రం అసంతృప్తి వెల్లడించబడింది, కేంద్ర సిబ్బంది సమ్మెకు చెందిన సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులు శ్రీ జోషి, శ్రీ నారదాపాయ్ ఒక ప్రకటనచేస్తూ ప్రభుత్వం కరవుభృతి విషయంలో సంప్రదింపుల సమయంనాటి వాగ్దానాలను ఉల్లంఘించిందన్నారు.

హింద్ మజ్దూర్ సభాధ్యక్షుడు శ్రీ దేవేన్‌సేన్ యిప్పటి జీతాలే కొత్త జీతాలకన్న మెరుగనీ పే కమిషన్ సిఫార్సులెంత అసంతృప్తికరమైనవో నేటి ఆర్థికమంత్రి ప్రకటనకూడా అంతేనని కరవుభృతి వ్యవహారం అనిర్ణీతంగానే ఉన్నదనీ పేర్కొన్నారు.

"ఇండియా దురదృష్ట రాజ్యంగా ఉంది"

ఆచార్య వినోబాభావే విమర్శ

ఇందోర్, ఆగస్టు 2

ప్రభుత్వమే సంక్షేమ రాజ్యాన్ని స్థాపించదలుస్తున్నప్పుడు సర్వోదయోద్యమపు అవశ్యకత ఏమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా ఆచార్య వినోబాభావే ఇప్పుడు భారతదేశం "సంక్షేమ రాజ్యంగాలేదు దురదృష్ట రాజ్యంగా ఉంది" అని విమర్శించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి తానేమి ప్రత్నామ్యాయ సంస్థను నిర్వహించడం లేదన్నారు.

ఈ నాడు కావలసింది పేదలకు, ధనికుల కరుణాకటాక్షం అని కూడా ఆచార్యభావే అన్నారు.

న్యూయార్కు ప్రత్తి

నూయార్క్, ఆగస్టు 2

ప్రారంభం	30. 96
ముగింపు	30. 95

ఎగువసభకు శ్రీమతి సిరిమావో నామినేషన్

అయితే ప్రతినిధుల సభలో ఆమె మాట్లాడే వాక్కుఉండదు

కొలంబో, ఆగస్టు 2

సిలోన్ ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో బండారునాయకే యీవేళ సిలోన్ ఎగువ సభకు సెనేటు సభ్యురాలుగా నామినేట్ చేయబడింది.

శ్రీ లంకప్రీడంపార్టీ సభ్యుడు ఎం. సి. డి. జోయసా యీమెకు స్థానం కల్పించే నిమిత్తం తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చాడు.

శ్రీమతి సిరిమావో ఎన్నికల్లో గెలిచిన వ్యక్తికాదు; కాని 4 నెలల్లో పల పార్లమెంటు సభ్యురాలుకావాలి అందుకని యీ నామినేషన్ పద్ధతి అవలంబించబడింది.

ఎగువసభ సభ్యురాలు ప్రధాన మంత్రిణిగా ఉండడం సిలోన్ చరిత్రలో ఇదే ప్రథమం. సిలోన్ రాజ్యాంగం ప్రకారం ఎగువ సభనుండి ఎన్నికైన మంత్రులు ప్రతినిధుల సభా కార్యక్రమాల్లో పాల్గొనరాదు. ఇందువల్ల సిలోన్ ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో ప్రతినిధులసభలో ప్రసంగించే అవకాశం ఉండదు.

రెండులక్షల టన్నుల పంచదార విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 2

భారత ప్రభుత్వము రెండులక్షల టన్నుల పంచదారను విడుదలచేయడానికి నిశ్చయించినట్లూ, ఉత్తర ప్రదేశ్, బిహారు, పంజాబులలోని ఫ్యాక్టరీలనుండి స్వేచ్ఛా విక్రయం నిమిత్తం పంచదార విడుదలచేయబడదనీ, కాగా యీ రాష్ట్రాలలోని ఫ్యాక్టరీల ఉద్యోగులకుఅమ్మకంకోసం మాత్రం ప్రతి ఫ్యాక్టరీకి కొద్దిమొత్తం విడుదలచేయడం జరుగుతుందనీ,ఆహార వ్యవసాయమంత్రిత్వశాఖ శాఖాధిపతి పంచదారవనస్పతిడైరెక్టరుకార్యాలయం నేడొకప్రకటనలో వెల్లడించింది

మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, బిహారు, పశ్చిమబెంగాలు, ఒరిస్సా, మద్రాసు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, హిమాచలప్రదేశ్ అస్సాం, మణిపూర్, త్రిపురలకు కంటోన్మెంటు ప్రాంతంలోని ఫ్యాక్టరీల నుంచి కేటాయింపు అయిన పంచదారను రాష్ట్ర ప్రభుత్వాలు నామినేటుచేసే వారికి మాత్రమేఅందజేయడం జరుగుతుందని కూడా ఆప్రకటన తెలుపుతున్నది.

1959 అక్టోబరు 25 వ తేదీన,1960 ఏప్రిలు 4 న జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం నిర్ణయించిన ధరలకు కేటాయింపు అయిన పంచదారను అందజేయడం జరుగుతుంది.

ఇండియాలో బ్రిటిష్ రాణి 22 దినాల పర్యటన

1961 జనవరి 21న రాక; రిపబ్లిక్ ఉత్సవాల సందర్శన; మార్చి1న తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్, ఆమె భర్త డ్యూకాఫ్ ఎడింబరోలు వచ్చే సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవాలనాటికి భారతదేశ పర్యటనకు రాగలరు.

1961 జనవరి 21 శనివారంనాడు ఎలిజబెత్ రాణి దంపతులు న్యూఢిల్లీకిచేర్తారు. వారు 11 దినాలు భారతదేశంలో ఉంటారు. తరువాత ఎలిజబెత్ రాణి 17 దినాలపాటు తూర్పు, పశ్చిమ పాకిస్థాన్‌లలో పర్యటించగలదు.

తిరిగి ఆమె ఫిబ్రవరి 17 న భారతదేశానికి వస్తుంది. మార్చి 1 న బ్రిటిష్ రాణి స్వదేశానికి ప్రయాణమయ్యే ముందు భారతదేశంలో అనేక ప్రసిద్ధ ప్రాంతాలను స్థలాలను నగరాలను దర్శించ గలదు

కార్యక్రమ వివరాలు త్వరలోనే ప్రకటించ బడుతాయి.

భారతదేశ పర్యటనకై ఆమె లండన్‌లో 1961 జనవరి 20 న బయలుదేరుతుంది.

పరిస్థితి బాగు పడకుంటే మళ్లీభద్రతా సంఘ సమావేశం

కాంగో ప్రధాని ప్రకటన

నూయార్క్, ఆగస్టు 2

కల్లోలిత కాంగో రిపబ్లిక్‌లో పరిస్థితులు రానున్న కొద్ది దినాల్లో బాగుపడని పక్షంలో తిరిగి భద్రతా సంఘ సమావేశాన్ని తాను కోరగలనని కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా నేడిక్కడ సూచించాడు. అవసర చర్యలనుగురించి ఆలోచించేందుకు భద్రతాసంఘ సమావేశాన్ని కోరేహక్కు తనకున్నదని ఆతడన్నాడు.

ప్రపంచంలో ఉన్నతోన్నత అంతర్జాతీయ సంస్థ భద్రతా సంఘం తీర్మానించిన మేరకు బెల్జియం ప్రభుత్వం వర్తించక బాహాటంగా ఉల్లంఘిస్తున్న పరిస్థితిని కాంగో ఎదుర్కొనవలసి వస్తున్నదని లుముంబా నేడు భద్రతా సంఘాధ్యక్షుడు ఆర్మండ్ బెరార్డ్ (ఫ్రాన్స్)కు ఒక లేఖ వ్రాస్తూ పేర్కొన్నాడు. బెల్జియం ప్రాతికూల్యం వల్లనే ఇంతవరకూ కటాంగా రాష్ట్రంలోకి సమితి సేనలు ఏమీ ప్రవేశించలేదనికూడా లుముంబా అన్నాడు.

కాంగోలో బెల్జియం సేనలు ఉండాల్సిన అవసరమేమీలేదు. సమితి సేనల సహాయంతో కాంగో సేనలు అన్ని వర్గాలవారి శాంతి భద్రతలకు బాధ్యత వహించగలవు అనిలుముంబా వ్రాశాడు.

భద్రతాసంఘతీర్మానాన్ని అనుసరించకుండా కాంగోలో తమ అస్త్రాలతో లండన్‌కుప్రయాణమయ్యాడు

కాంగోలో తమ అస్త్రావసరాన్నిగూర్చి బెల్జియం చేసే ప్రకటనలన్నీ అసంగతాలని కూడా లుముంబాఅన్నాడు కాంగోపై తమ అధికారాన్ని చలాయించేందుకు కాంగోను విచ్ఛిన్నపరచడమే బెల్జియం ఆశయంగా పెట్టుకున్నదని లుముంబా ఆరోపించాడు.

కాబట్టి మొత్తం కాంగోనుండి బెల్జియం సేనలు తక్షణం వైదొలగడమే ప్రస్తుత ప్రధానకర్తవ్యం అని లుముంబా అన్నాడు.

కాంగో అల్లర్లసందర్భంగా మూసివేయబడిన బెల్జియంసంస్థల్ని మరో 8దినాల్లోగా తెరువకపోతే నాటిని కాంగోప్రభుత్వం స్వాధీనంచేసుకుంటుందని కాంగోలో పెరిగిననిరుద్యోగ సమస్యదృష్ట్యా యీచర్య అవసరమౌతుందనీ నేడు లియొపాల్డువిలిలో కాంగోమంత్రివర్గం ఒకప్రకటనచేసింది

కాంగో ప్రధాని లుముంబా యీరాత్రే లండన్‌కుప్రయాణమయ్యాడు

హామర్షెల్డు హెచ్చరిక

కాంగోభవిష్యత్తునుగురించిప్రపంచ అగ్రరాజ్యాల్లో భేదాభిప్రాయాలు పొడసూపితేమట్టుకు కాంగోకునష్టమే తప్పలాభంఉండదని ఐక్యరాజ్యసమితి ఉన్నతకార్యదర్శి డాగ్ హామర్షెల్డు కాంగోనాయకులకు ఒక హెచ్చరిక చేశాడు.

కాంగో అధ్యక్షుడు కసవాబు కూడా హాజరైన ఒకవిందులోమాట్లాడుతూ డాగ్ అగ్రరాజ్యాలమధ్య విభేదాలను వినియోగించుకోజూస్తే మాత్రం కాంగో ప్రగతికి ఆటంకం ఏర్పడుతుందన్నాడు

కాంగో అధ్యక్షుడు కసవాబు ప్రసంగిస్తూ ఐక్యరాజ్యసమితిపట్ల కాంగోకు పూర్తివిశ్వాసంఉందన్నారు

హామర్షెల్డు రేపు జోహెన్స్‌బర్గు వెళ్లి తిరిగి 7 వ తేదీన తిరిగివస్తాడు. అప్పుడాయన కాంగో ప్రధాని లుముంబాను కలుస్తాడు.

బెల్జియంపై ఘనా ఆరోపణ

కాంగోపై బెల్జియం సాయుధ దురాక్రమణ జరిపినట్లు ఆరోపిస్తూ ఘనా విదేశాంగమంత్రి అకో అడ్జీ ఒక ప్రకటన చేశాడు. ఈ దురాక్రమణ కొనసాగితే బెల్జియంను దురాక్రమణ దారుగా పేర్కొంటూ ఐక్యరాజ్య సమితి తీర్మానించాలని ఘనా కోరవలసి వస్తుందని ఆతడు భద్రతా సంఘ సభ్యులకు అందజేసిన తన లేఖలో పేర్కొన్నాడు.

నిరుద్యోగ నిర్మూలనకై 7 లక్షల పైబడి ఖర్చుతో పారిశ్రామిక కేంద్రాలు

నగరంలో ఐదింటిని ఆగస్టు 15న ప్రారంభించే ప్రయత్నం

హైదరాబాద్, ఆగస్టు 2

జంటనగరాలలో నిరుద్యోగ నిర్మూలనకు ఉద్దేశించి తలపెట్టబడిన 20 లక్షు పారిశ్రామికోత్పత్తి కేంద్రాలలో ఐదింటిని స్వాతంత్ర్యదినోత్సవం -ఆగస్టు15 -నాడు ప్రారంభించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.

తత్క్షణమే జంటనగరాల్లో ఈ పథకాలక్రింద కృషి కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వము 7 లక్షల 21 వేలదాకా డబ్బు మంజూరుచేసినట్లు నేడు లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ పకటించారు.

జంటనగరాలలో ముఖ్యంగా నిరుపాధిక ప్రాంతాల్ని ఎన్నుకొని యీ లఘు పారిశ్రామికోత్పత్తి కేంద్రాల్ని స్థాపించడానికి పారిశ్రామికసహకార సంఘాలఫెడరేషన్ శ్రద్ధవహిస్తున్నది

మొత్తంవ్యక్తులనుండి, సంస్థలనుండి పరిశ్రమ అభ్యర్థనను అనుసరించి 275 సూచనలు చేరాయి. వాటిన్నొక ప్రత్యేకకమిటిపరిశీలించింది. ఈలఘు పారిశ్రామికోత్పత్తి కేంద్రాల వ్యవహారాల్ని నిర్వహిస్తూఅజ్ఞాయిషీవహించేదుకు వాణిజ్య పరిశ్రమలశాఖ డైరెక్టోరేట్‌లో ప్రత్యేక సిబ్బంది పనిచేస్తున్నది

రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఈవేళ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ గతమార్చినుండి యిప్పటివరకూ జంటనగరాలలో నిరుద్యోగ నిర్మూలనకు ఉద్దేశిస్తున్న పథకాల ఏర్పాట్లకుచెందిన వేగవంతమైన ప్రగతిని సమీక్షించారు.

ఈనిరుద్యోగ నిర్మూలన పథకాలక్రింద ప్రభుత్వము గ్రాంట్లు మాత్రం యివ్వడములేదనీ వ్యక్తులు, సహకార సంఘాలు సూచించిన పథకాల క్రింద ఋణాలుగా దాదాపు లక్షా80 వేలు మంజూరు చేయబడిందనీ ఈ పథకాల క్రింద 250 మందికి ఉపాధి లభిస్తుందనీ శ్రీ లక్ష్మణ్ చెప్పారు. పారిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్ ఆధ్వర్యాన ఏర్పాటయ్యే 20 కేంద్రాలలో 500 మందికి ఉపాధిలభిస్తుందనీ వీటికై 5 లక్షల 30 వేలు మంజూరయిందనీ కూడా లఘు పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మణ్ వివరించారు.

ఈ కేంద్రాలలో ఉత్పత్తి అయ్యే వస్తువులను అమ్మకానికి ఉంచేనిమిత్తం రెండు ఎంపోరియంలను కూడా నగరములో ప్రథమంగా ఏర్పాటు చేయడానికి తలపెట్టబడిందని ఆయన అన్నారు నగర కీలకవ్యాపార ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ నిర్మిస్తున్న దుకాణాలను ఈ ఎంపోరియంల కోసం సేకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా శ్రీ లక్ష్మణ్ వివరించారు.

ఈ కేంద్రాల కార్యక్రమాల్ని విజయవంతముగా నిర్వహించడానికి ఎం ఎల్.ఏలు, కార్పొరేటర్ల సలహా సహాయాన్ని కూడా సాధించడం జరుగుతున్నదని మంత్రి శ్రీ లక్ష్మణ్ తెలియజేశారు. (మా.వి)

కాంట్రాక్టుకూలీ పద్ధతిని రద్దు చేయాలి

సిమెంటు పారిశ్రామికసంఘ సమావేశంలో శ్రీ అబీద్ అలీ ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

వీలైనంత వరకు కాంట్రాక్టు కూలీ పద్ధతిని రద్దుచేయడం అవసరమని కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబీద్ అలీ ఈవేళ యిక్కడ సిమెంటుకు సంబంధించిన త్రైపాక్షిక పారిశ్రామిక సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. కాంట్రాక్టు పద్ధతిఉన్నచోట, కాంట్రాక్టు కూలీలకు సరిగా వేతనాలు ముట్టేట్టుచూసే బాధ్యత ప్రధాన యజమానులే వహించాలనీ కాంట్రాక్టు కూలీలనుకూడా స్వయంగా పెట్టుకున్న పనివారికి వలెనే చూడాలనీ, శ్రీ అబీద్ అలీఅన్నారు. సిమెంటు పరిశ్రమలో కాంట్రాక్టు కూలీ పద్ధతిని తొలగించడానికి యింకా కొంత ప్రయత్నించవలసి ఉందనీ, కాగా కాంట్రాక్టు కూలీల సంఖ్యను సిమెంటు కంపెనీలు చాలవరకు యిదివరకే తగ్గించి వేశాయనే మాట నిజమనీ అన్నారు

వేతనాల పెరుగుదలకు సంబంధించిన సిమెంటు పరిశ్రమ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులు కొన్ని సిమెంటు పరిశ్రమలో పని భారానికి సంబంధించిన పరిశీలనలు పూర్తిఅయిన తర్వాత అమలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించి ఉన్నందున ఆపరిశీలనలు జరపడం చాలా అవసరమని శ్రీ అబీద్ అలీ చెప్పారు సిమెంటు పరిశ్రమ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులు ఎంతకాలం అమలులో ఉంటాయి అనే విషయంపై స్పందిస్తూ, జవుళి పరిశ్రమ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సు చేసినట్లు వారిని 5 ఏళ్ళపాటు అమలు జరపవచ్చునని శ్రీ అబీద్ అలీ అన్నారు.

వేతన నిర్ణాయకసంఘం సిఫార్సుల విషయంలో పొడసూపే సందేహాలను తీర్చడానికి కేంద్ర యంత్రాంగం ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను గురించి మాట్లాడుతూ, ఈవిషయాలలో అంతా వీలైనంతవరకు ఒకేపద్ధతిని అవలంబించేట్లు చూడడానికిఏమి ఏర్పాట్లు చేయాలి అన్నదే ప్రధాన సమస్య అనీ. సిమెంటు పరిశ్రమలో కార్మికులకు యజమానులకుమధ్య సంబంధాలు బాగా అభివృద్ధి చెందినందుకు తాను సంతోషిస్తున్నాననీ వారి పరస్పర సంబంధాలు ముందుముందు యింకా అభివృద్ధి చెందగలవనే ఆశిస్తున్నాననీ ఉపమంత్రి అన్నారు.

గ్రేటర్ హైదరాబాద్:-

శ్రీవేదప్రకాశ్ దుసాజ్ శ్రీ రామారావు డోకే

కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయరు పదవులకు కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 2

గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ప్రథమ మేయర్ పదవికి యీవేళ కాంగ్రెసు అభ్యర్థిగా సికింద్రాబాదు కార్పొరేషన్ డిప్యూటీ మేయరు శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ నిర్ణయించబడ్డారు. డిప్యూటీ మేయరుగా శ్రీ రామారావుడోకే కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికయ్యారు.

ఈవేళ గాంధీభవన్‌లో కాంగ్రెసు మున్సిపల్ పార్టీ సమావేశమై ఈ అభ్యర్థులను ఎన్నుకొన్నది,

మేయర్ పదవికి అభ్యర్థులుగా శ్రీ దుసాజ్, శ్రీమతి రాణీ కుముదినీదేవి పోటీ చేశారు, అలాగే డిప్యూటీ మేయర్ పదవికి అభ్యర్థులుగా శ్రీ డోకే, శ్రీ మహేంద్రజీలు పోటీ చేశారు, ఎవరికెన్ని ఓట్లు వచ్చినదీ రహస్యంగా ఉంచబడినప్పటికీ శ్రీ దుసాజ్, శ్రీ డోకేలు అత్యధిక మెజార్టీతో కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నికయ్యారని తెలుస్తున్నది.

ఇటీవల కార్పొరేషన్లకుఎన్నికైన కార్పొరేటర్లు రేపు దారుస్సలాంలోని హైదరాబాదు కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశమై గ్రేటర్ హైదరాబాద్ మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకుంటారు. వైదొలుగుతున్న హైదరాబాద్ మేయర్ శ్రీ రోషన్ అలీఖాన్ సమావేశానికి అధ్యక్షత వహించవచ్చు.

పార్టీల బలాబలాలు

గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ మొత్తం 92 సీట్లలో 48 సీట్లు కాంగ్రెసుకు ఉన్నాయి. మజ్లిస్ 17, యు. సి. సి. 4, స్వతంత్రులు 13, సోషలిస్టులు 3, పి. ఎస్. పి. 1, కమ్యూనిస్టులు 1, పౌరహక్కుల సంఘం 1, స్వతంత్ర కాంగ్రెసు 2 సీట్లు పొంది ఉన్నాయి. ఇంకా రెండు స్థానాలకు ఎన్నికలు జరుగాల్సిఉంది. ఇప్పటికి ప్రతిపక్షాల మొత్తం బలం 42 అన్నమాట.

శ్రీ దుసాజ్, శ్రీ డోకేల ఎన్నికను పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి ప్రకటించారు. వారి నాయకత్వాన కాంగ్రెసు పార్టీ క్రమశిక్షణతో వ్యవహరించగలదని ఆయన ఆశించారు. మున్సిపల్ కాంగ్రెసు పార్టీ వ్యవహారాల్లో పి. సి. సి అధ్యక్షుం తీసుకోవలసిన అవసరం రాదనే శ్రీ నరోత్తమరెడ్డి భావించారు.

నిన్న, నేడు పార్టీ సమావేశాల్ని నిర్వహించి నిబ్బరంగా ఎన్నికను సాగించినందుకు శ్రీ దుసాజ్ పి. సి. సి. అధ్యక్షునికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీ డోకే కూడా తన అభినందనలు అందజేశారు.

బీహార్ నదుల వరదలు

రత్నగిరి జిల్లాలో వర్షాలకు ముగ్గురి మృతి

పూర్ణియా, ఆగస్టు 2

బీహార్ నదులు మహానంద, కంకాయి ముప్పుగురవి పొంగి ప్రవహిస్తున్నవి. నుమారు లక్షమంది ప్రజలకు వరదలవలన నష్టం సంభవించినది. రాకపోకలకు అవరోధం కలిగింది. పంటలు నాశనమైనవి, అనేకమంది ప్రజలు నిరాశ్రయులైనారు. జిల్లా అధికార్లు సహాయ చర్యలకు పూనుకొన్నారు

మహారాష్ట్రలోని రత్నగిరిజిల్లాలో ఎడతెగని వర్షాలకు చాలభాగం మునిగి పోయింది. ముగ్గురు చనిపోయారు.

మేము ఉత్పత్తి చేయు వస్తువుల నాణ్యతను పెంపొందించిన కారణంగా మా వివిధ వస్తువుల బ్రేడ్ మార్కులలో మార్పును ప్రవేశపెడుతున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.

మైదా - సోజి - పిండి - తవుడు - పిట్టు

మా ప్రత్యేక ఉత్పత్తులు,
బిస్కట్ల పిండి - మరియు శ్రేష్ఠమైన మైదా
31-7-1960 వరకు మా బ్రేడ్ మార్కు

1-8-1960 తేదీ నుండి మా బ్రేడ్ మార్కు



సప్లయి కొరకు సంప్రదించండి:

ది హైదరాబాద్ ఫ్లోర్ మర్చంట్ కార్పొరేషన్,
ముఖ్యార్ గంజ్, హైదరాబాద్ (ఆం. ప్ర)
లేదా
ది హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.
ఆబిద్‌రోడ్, హైదరాబాద్ (ఆం ప్ర)
ఫోన్, నెం: 4774; 4675. గ్రామ్స్: రోల్ ఫ్లోర్.

A. A.

ఆయుర్వేద విశారద పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 2

బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ గత జూన్‌లో జరిపిన ఆయుర్వేద విశారద పరీక్షలో క్రిందినంబర్లుగల వారు కృతార్థులైనారు:

ప్రథమ పరీక్ష

మెరిట్ ప్రకారం: 20 60.

ప్యాసైనవారు: 2 7 27 28 32 40 47 51 52 56 63 67 68 76 79 80 82 88 89 91 94 95 96 104 107 113 117 120 121 123 124 127 128 130 132 133 134 మరియు 323.

ద్వితీయ పరీక్ష

మెరిట్ ప్రకారం: 164 226.

ప్యాసైనవారు: 148 149 150 161 162 163 165 178 181 184 189 190 193 195 198 200 201 203 207 208 210 211 212 216 219 221 223 227 233 242 245 248 249 250 254 259 మరియు 261.

తృతీయ పరీక్ష

264 265 266 267 268 270 271 276 279 280 290 291 293 296 298 300 302 304 306 311 312 313 314 315 318 320 321 మరియు 322.

కార్మిక వివాదం

హైద్రాబాద్, ఆగస్టు 2

గుంటూరుజిల్లా మోటారువర్కర్ల సంఘానికి చెందిన శ్రీ యాకుబ్ బేగ్‌కు ఎపిజి 501నెంబరుగల బస్సు యజమానికి మధ్య బేగ్‌ను పనినుండి తొలగించ నందుకు కార్మిక వివాదము యేర్పడి వున్నందువల్ల యీ వివాదాన్ని గుంటూరు కార్మిక న్యాయస్థానము తీర్పుకు పంపారు.

కార్మిక సంఘాల నమోదు

కార్మిక సంఘాల చట్టము క్రింద దిగువ సంఘాలు నమోదు చేయబడ్డాయి.

మూసీప్రాజెక్టు ఉద్యోగుల కార్మికుల సంఘము, మూసీప్రాజెక్టుక్యాంప్, నల్గొండజిల్లా. దీనికి అధ్యక్షుడు, శ్రీ ధర్మభిక్షం, కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి.

ఆంధ్రప్రదేశ్ ఐస్, ఐస్‌ఫ్రూట్, ఐస్‌క్రీం మాన్యుఫాక్చరు అసోసియేషన్, టైలిలాస్, హైకోర్టు వెనుక, హైదరాబాదు. దీనికి అధ్యక్షుడు శ్రీ తిగంబర్ సింగ్, కార్యదర్శి శ్రీ షేక్ సులేమాన్.

పూల్ ఎక్సుప్రాథమిక సహకార సంఘాల ఉద్యోగుల సంఘం 1-8-538 చికడ్‌పల్లి, హైద్రాబాదు. దీనికి అధ్యక్షుడు శ్రీ వి.రామకృష్ణయ్య, కార్యదర్శి శ్రీ కె. వి. చలపతిరావు.

కేంద్రప్రభుత్వ ఇన్‌లాండ్ స్కాలర్ షిప్పులు

మెట్రిక్యులేషన్ ముగిసినతరువాత ఉన్నత చదువులుచదివేనిమ్నజాతులు, నిమ్నతెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వము కొత్తగా మంజూరుచేసే ఇన్‌లాండ్ స్కాలర్‌షిప్పులకు దరఖాస్తు ఫారాలు హైదరాబాదు నారాయణగూడ, 3-5-115 లోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖాధైరెక్టరు కార్యాలయములో లభిస్తాయి ఉన్నత విద్యాసంస్థల అధిపతులవద్ద కూడ దొరుకుతాయి. 1959-60 లో చదివిన అభ్యర్థులు తిరిగి స్కాలర్‌షిప్పును పొందటానికి పెట్టుకునే దరఖాస్తుఫారాలు విద్యాసంస్థల అధిపతుల ద్వారా ఆయావిద్యార్థులకు పంపబడును. కొత్తగానూ, తిరిగి స్కాలర్‌షిప్పులు పొందగోరేవారు తమ తమ దరఖాస్తు ఫారాలను 15-8-60వ తేదీలోగా అంద జేయాలి.

కెయిరోలో కాంగోదినం

బెల్జియం రాయబార కార్యాలయంముందు పికెటింగ్

కెయిరో, ఆగస్టు 2

నూతనకాంగో రిపబ్లిక్‌పట్ల తమ సానుభూతిని ప్రకటిస్తూ బెల్జియం దురాక్రమణను నిరసిస్తూ యీవేళ కెయిరోలో కాంగోదినోత్సవం జరుపబడిన సందర్భంగా ఆఫ్రికన్ జాతీయవాదుల ప్రతినిధివర్గం బెల్జియంరాయబారిని కలిసి తమతీర్మానాన్ని అందజేయప్రయత్నించింది. కాని రాయబారి లోపలనేఉండి యీప్రతినిధుల్ని కలువ నిరాకరించి తనకార్యాలయం తలుపులుమూశాడు.

ఈ బెల్జియం రాయబార కార్యాలయంముందు పికెటింగ్ సాగింది. బెల్జియం రక్షకదళాలు నేడు యీప్రాంతములో ఇనుమడింపబడ్డాయి.

తన చర్యద్వారా కాంగో లో బెల్జియం దురాక్రమణను యీ రాయబారి ధ్రువపరుస్తున్నాడనీ. కలోనియలిస్టులు ఆఫ్రికానుండి వైదొలగాలనీ పికెటింగ్‌లు నినాదాలు చేశారు.

శార్వరి సం॥ శ్రావణ శు॥ ఏకాదశి రా 10-6 జ్యేష్ఠ రా 10-6 ఉ॥ వ 6-47 వరకు తె వ 5-16నుంచి (శాలివాహన శకము: 12-5-1882) 1960 ఆగస్టు 3 బుధవారము

"వినుమట్టి మంత్రిగామం
బు సం గ్రోధంబునను
లోభమున భయమునం
గార్య నిరూపణంబు
వదలక, వినీతుం డై
నడచు టధిక విభ
వముం జేయున్."
- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 3

బుధవారము

మన నీటి పారుదల ప్రాజక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో క్రొత్తగా ప్రారంభించి, నిర్మించవలసిన ప్రాజక్టులనుగూర్చి కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్‌తో చర్చలు జరిపిన పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఢిల్లీనుండి తిరిగి వచ్చిన తరువాత గావించిన ప్రకటన ఆశాజనకముగా నున్నది. ఈ ప్రకటనలో శ్రీ సత్యనారాయణరాజుగారు అన్ని వివరాలను చక్కగా తెలిపియున్నారు. మన నీటి పారుదల ప్రాజక్టుల సత్వర ప్రారంభము కొరకు మంత్రిగారు గావించుచున్న కృషి ప్రశంసనీయమైయున్నది. మంత్రిగారు తెలిపిన వివరాల ప్రకారము గొట్టాలో రిజర్వాయర్ మరియు సింగిడిలో బ్యారేజి నిర్మాణముతో వంశధార ప్రాజక్టుకు ఒరిస్సా ప్రభుత్వము ఆమోదించినదని తెలుసుకొనుటకు మిక్కిలి సంతోషించుచున్నాము. వంశధారకూడ వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడు ప్రాజక్టు. అందుచేత వెంటనే దీని పని ప్రారంభము కావలసిన అవసరము యెంతయో కలదు.

ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన రెండవ ప్రాజక్టు శ్రీశైలము ప్రాజెక్టు. ఈ విషయమై చాల కాలము నుండి ప్రయత్నాలు కొనసాగుచున్నవి. ఆ ప్రయత్నాలు సత్వర భవిష్యత్తులోఫలవంతముకాగలవని శ్రీసత్యనారాయణ రాజుగారి ప్రకటన వలన తెలియుచున్నది. ఇది మిక్కిలి ముదావహమైన విషయము. శ్రీశైలం ప్రాజక్టు జలవిద్యుత్ ప్రాజక్టు. అందుచేత దీని ప్రయోజనము విస్తృతమైనది. ఈ ప్రాజక్టును నిశ్చయముగా మూడవ ప్రణాళికలో చేర్చుటకు ఆమోదింపబడినది. మూడవ ప్రణాళిక కనుజూపు మేరలో కనుపించుచున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ విషయమై ప్రాథమిక చర్యలను తీసికొనుచున్నది. ఒక సూపరింటెండింగ్ యింజనీయరు కొంత సిబ్బందితో యిందుకొరకు ప్రత్యేకముగా నియమితులైనారు. ఈయన యధ్వర్యమున శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజక్టుకు కావలసిన ప్రాతిపదికమైన యేర్పాటులు జరుగుచున్నవి.

మూడవదైన పోచంపాడు ప్రాజక్టు తెలంగాణ ప్రజలపాలిటి కల్పవృక్షము. తెలంగాణ ప్రాంతములో నివసించుచున్న ఒక కోటి పైచిలుకు ప్రజానీకానికి పెన్నిధివంటిదీపోచంపాడు ప్రాజక్టు. ఈ ప్రాజక్టు నిర్మాణ కార్యక్రమము యిప్పటికే ప్రారంభము కావలసియుండెను. కాని యిందులో యిప్పటివరకు కొంత ఆలస్యము జరిగినది. మరి కొంత ఆలస్యము వాంఛనీయము కాజాలదు. ఈ ప్రాజక్టు మీద తెలంగాణ రైతులు తమ ఆశలన్నియును కేంద్రీకరించుకొని యున్నారు. రెండు నూర్ల సంవత్సరాల నుండి ఆర్థికముగా చితికిపోయిన వ్యవసాయానికి సరియైన సదుపాయాలులేక, పన్నుల భారము చేత కృశించియున్న ఒక కోటి ప్రజానీకానికి యీ పోచంపాడు ప్రాజక్టు కామధేనువు కాగలదు. మహారాష్ట్రప్రభుత్వపు ఆక్షేపణఱొకటి దీనికి ప్రతిబంధకముగా చూపించబడుచున్నది. గడచినసారి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు బొంబాయి వెళ్ళినప్పుడు సూత్రప్రాయముగా యీ ప్రాజక్టు నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వము ఆమోదించియుండెను త్వరలో తిరిగి శ్రీ సత్యనారాయణరాజుగారు బొంబాయి వెళ్ళి యీ సమస్య పరిష్కరించుకొని రాగలరని తెలుసుకొనుటకు సంతోషించుచున్నాము. గోదావరీ నదీ జలాల పంపిణినిగూర్చి కొన్ని సంవత్సరాల క్రింద ఒక నిర్ణయము జరిగియుండెను. ఈ నిర్ణయానుసారము ఆంధ్రప్రదేశ్‌కు రెండు నూర్ల యిరువదియేడు వేల మిలియన్ల క్యూబిక్ అడుగుల నీళ్లు యీయవలెనని నిర్ణయింపబడియుండెను. ప్రస్తుతము యిందులో సుమారు నాలుగవవంతు నీరునే పోచంపాడు ప్రాజక్టు ఉపయోగించుకొనగలదు. అందుచేత యీ విషయమై మహారాష్ట్ర ప్రభుత్వ ఆమోదము అవసరమే లేదు. కాని యే కారణమువలననో పూర్వపు మంత్రిగారు యీ సందర్భమున మహారాష్ట్ర ప్రభుత్వముతో సంప్రదింపులు ప్రారంభించినారు. ఆ సంప్రదింపులు పోచంపాడు నిర్మాణానికి ఒక ప్రతిబంధకముగా పరిణమించినవి. త్వరలో శ్రీ సత్యనారాయణరాజుగారు బొంబాయి వెళ్ళి జరుపనున్న సంప్రదింపుల ఫలితముగా యీ ప్రతిబంధకము తొలగిపోయి, పోచంపాడు సత్వర నిర్మాణ ప్రారంభము సాధ్యము కాగలదని ఆశించుచున్నాము.

ఆర్థికముగాకూడ శ్రీ సత్యనారాయణరాజుగారు తమ ప్రకటనలో తెలిపినట్లు పోచంపాడు నిర్మాణానికి యేవిధమైన అడ్డంకులు ఉండవలసిన ఆవశ్యకత లేదు. ఎందుకనగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దేవునూర్ ప్రాజక్టును నిపుణుల సలహా ప్రకారము వదలుకొని, పోచంపాడును ప్రత్యామ్నాయ ప్రాజక్టుగా అంగీకరించినది. దేవునూర్ ప్రాజక్టుకు కేటాయించిన డబ్బులో యేడున్నర కోట్ల రూపాయల వరకు మిగిలి, పోచంపాడు ప్రాజక్టుకు లభ్యమగుచున్నవి. ఇందుకుతోడుగా తెలంగాణ సెక్యూరిటీలను విక్రయించి, మరికొన్ని కోట్ల రూపాయలు యిందుకొరకు వినియోగించు అవకాశము కలదు. కావున కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్ యీ విషయమై ఆర్థిక సంబంధమైన ఆక్షేపణలు చేయవలసిన ఆవశ్యకత యేమియును లేదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ పోచంపాడు ప్రాజక్టు నిర్మాణము సత్వరముగా ప్రారంభము కావలెనని ఒక కోటి ప్రజలు యేకకంఠముతో కోరుచున్నారు. ఆ కోరిక తక్షణమే సఫలము కాగలదని ఆశించుచున్నాము.

ఏలేరు రిజర్వాయర్ నిర్మాణం

సత్వరం పూర్తయేటట్లు ప్రభుత్వం, ప్రజలు శ్రద్ధవహించి పనిచేయాలని శ్రీరుద్రరాజు విజ్ఞప్తి

ఏలేశ్వరం, ఆగస్టు 2

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు, జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ వుండవల్లి సత్యనారాయణమూర్తి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా ఎన్నికయిన సందర్భముగా వారి గౌరవార్థం ఏలేశ్వరం మేజర్ పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్ శ్రీ సామంతుల దొరయ్యచే విందు జరుపబడింది ఈ విందుకు శాసన సభ్యులు శ్రీ దురుశేటి గోపాలరావు, జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి పలువురు అధికార, అనధికార ప్రముఖులు ఆహ్వానింప బడినారు.

ఆహూతులకు ట్రావెలర్స్ బంగళా వద్ద పంచాయతీ ప్రెసిడెంటు శ్రీసామంతుల దొరయ్య, వైస్ ప్రసిడెంటు శ్రీ మూదినారాయణస్వామి, శ్రీ సామంతుల కిత్తయ్య, శ్రీ అలమండ వీరరాఘవస్వామి ప్రభృతులుస్వాగతము చెప్పారు.

ఈ సందర్భంగా నాటి సాయంత్రం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఈ సభకు ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు రైతులు అనేకమంది విచ్చేశారు.

సభాధ్యక్షులు శ్రీ తోట రామస్వామిగారు యిలాఅన్నారు: "ఇది కేవలం శాసనమండలి సభ్యుల అభినందన సభకాదు. దీనిని ఏలేరు రిజర్వాయరు ఆయకట్టు రైతుల మహాసభ అంటేనే సమంజసంగా వుంటుంది ఈ రిజర్వాయరు నిర్మాణానికి సంబంధించిన పరిశోధనలు 20 సంవత్సరాల నుంచి జరుగుతున్నాయి. అప్పటి నుంచి ప్రజలు ఆందోళన చేస్తూనే యున్నారు. దానిఫలితంగా మొన్ననే ఈ రిజర్వాయరుకు ప్రభుత్వం 120 లక్షల రూపాయలు కేటాయించినట్లు ప్రకటించింది. ఆలస్యంగా నయినా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టినందుకు ఎంతోసంతోషిస్తున్నాను. డబ్బు మంజూరయినంత మాత్రాన పనిపూర్తి అయినట్లు భావించక, దాని ఆయకట్టుకింద గల ఆయా గ్రామాలరైతులు సంఘాలుగా యేర్పడి, రిజర్వాయరుపని చురుకుగా సాగి, అందుకు కేటాయించిన సొమ్ము సక్రమంగా వినియోగపడేటట్లు చూడాలి అందుకు నేటినుంచీ రైతులు శాంతియుత ఆందోళనచేసిఅనతికాలంలోనే ప్రాజక్టు ఫలితాన్ని పొందుతారనిఆశిస్తున్నాను"

జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగ రాజుగారు ప్రసంగిస్తూ సౌజన్యంతో, శాంతియుత పద్ధతులద్వారా వ్యక్తిగత కోర్కెలనే సాధించు కొనగలుగుతున్నప్పుడు, ఒకవ్యక్తికి అతీతమయినది, ప్రజా సంక్షేమకరమయినది అయిన ఏలేరు రిజర్వాయరు విషయంలో మనంప్రభుత్వ సహాయాన్ని ఎంతగానయినా పొందగలమని అంటూ అందుకుగాను ఆయకట్టు కిందగల రైతులందరు రిజర్వాయరు పనిని వెంటనే ప్రారంభించేటందుకు ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత కాంగ్రెసు సంస్థ పవిత్రతకు అభివృద్ధికి కృషిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తమ హృదయ పూర్వక కృతజ్ఞతను తెలుపుతూ, ప్రతిపౌరుడు కలకాలం కాంగ్రెసు సంస్థ ద్వారా సర్వతోముఖాభివృద్ధిని గాంచాలని అభిలషిస్తున్నానుఅని శ్రీ రామలింగ రాజు అన్నారు.

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ వుండవల్లి సత్యనారాయణమూర్తి ప్రసంగిస్తూ ఇలాఅన్నారు: "ఈ నాడు మనం ప్రజాస్వామిక యుగంలో ఉన్నాం. ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తరువాత భారత దేశంలో మొట్ట మొదటిసారిగా పంచాయతీసమితులు, జిల్లాపరిషత్తులు ఏర్పాటుచేసి, పరిపాలనా వికేంద్రీకరణ ద్వారా అధికారాన్ని ప్రజలపరంచేసిన గౌరవం మన రాష్ట్రప్రభుత్వానికే దక్కింది. ఇదివరకు తాలూకాబోర్డులు, జిల్లాబోర్డులు ఉన్నప్పటికి, వాటికినామమాత్రపు అధికారమే వుండేది. కాని పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు అలాకాదు. వాటికి సంపూర్ణ అధికారం ఉన్నది వివిధగ్రామాలపంచాయతీ అధ్యక్షులు, సమితి సభ్యులు గనుక ఆయా గ్రామాల అవసరాలను పరస్పరం చర్చించుకొని, వాటి అభివృద్ధికి సమితిద్వారా కృషిచేసుకొన వచ్చు. అలాగే జిల్లాలోని పంచాయతీ సమితుల అధ్యక్షులు, శాసనసభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులు అవుతారు కాబట్టి ఆయా ప్రాంతాల సంక్షేమ పథకాలను తయారుచేసి, పరిషత్ సమావేశంలో ఆమోదాన్ని పొంది ఆయా ప్రాంతాల అభివృద్ధికి జిల్లాపరిషత్ ద్వారా కృషిచేసుకొన వచ్చు.

ఒక్కమాటలోచెప్పాలంటేఇప్పుడు ప్రతిజిల్లాలోను పరిపాలనసాగిస్తున్నది పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులే. కాబట్టి పరిపాలనను ఇంతగా ప్రజల హస్తగతం చేసిన ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు పూర్తిగా సమర్థించాలని కోరుతున్నాను".

తరువాత ఏలేరు రిజర్వాయరు విషయాన్ని గురించి ప్రసంగిస్తూ యీ ప్రాంతం రైతులు చేస్తున్న ఆందోళనను రిజర్వాయరు అవసరాన్ని గుర్తించి, ప్రభుత్వం యేనాటికయినా దీనికి డబ్బుమంజూరు చేసినందుకు తమ హర్షాన్ని తెలుపుతూ, సొమ్ము కేటాయించ బడిన తరువాత కూడా ఎన్నో కార్యక్రమాలు అమలు జరుగకుండా పోయిన అనేక విషయాలను గుర్తుచేసి యీ రిజర్వాయరుపని చురుకుగా సాగేందుకు ప్రతిఒక్కరుప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అందుకు తగిన శాంతియుత ఆందోళన అవసరమని శ్రీ సత్యనారాయణమూర్తిఅన్నారు.

తరువాత ఈ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ దురుశేటి గోపాలరావు ప్రసంగిస్తూ రిజర్వాయరు నిర్మాణ కార్యక్రమం పూర్తిఅయ్యేంతవరకు మనం పడకడిక్షతో పని చెయ్యాలని అంటూ, రిజర్వాయరుఆయకట్టు క్రింద గల అన్నిగ్రామాల రైతులు ఒకసభ నేర్పాటుచేసి ఆయా గ్రామ రైతు సంఘాలద్వారా ఎప్పటికప్పుడు రిజర్వాయరు పనిని చురుకుగా జరిపించుకొనడం అవసరమనీ అందుకు తీవ్రంగా కృషిచేయాలనీ సొక్కి వక్కాణించారు.

ముఖ్యంగా తాము శాసన సభ్యులు అయినప్పటి నుంచీ ఏలేరు రిజర్వాయరు విషయంలో శ్రీ గోపాలరావుగారు చేసిన అశేషకృషిని ప్రశంసిస్తూ పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

తరువాత పంచాయతీ మెంబరు శ్రీ సామంతుల చిన్నయ్య అభివందనాలతో సభ జయప్రదంగా సమాప్తమయింది.

త్వరితంగా ఖనిజ పరిశ్రమాభివృద్ధి

ఆగస్టు 6న భోపాలులో సలహా సంఘం సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

భోపాలులో 1960 ఆగస్టు 8 వ తేదీన సమావేశమయ్యే ఖనిజ వ్యవహార సలహా సంఘం అష్టమ సమావేశములో ఖనిజ పరిశ్రమ శీఘ్రాభివృద్ధి సాధనకు సంబంధించిన అనేక ప్రతిపాదనలు పరిశీలించబడతాయి.

కేంద్రగనులూ, చమురు శాఖా మంత్రి, శ్రీ కె.డి. మాలవీయ అధ్యక్షత వహిస్తారు.

1958 వ సంవత్సరపు ఖనిజాభివృద్ధి నియమావళికి తలపెట్టిన సవరణ క్రింద ఖనిజాల త్రవ్వకం విషయాల్లో గని యజమానులకు ఉత్తర్వు లిచ్చే అధికారం భారత గనుల సమాచార శాఖ డైరెక్టరుకు సంక్రమిస్తుంది.

ఒరిస్సాలో ఖనిజ సంపద పుష్కలముగావున్న ప్రాంతాల నుండి ముడి ఖనిజాలను రవాణాచేసేందుకు రైల్వే సౌకర్యాలను పెంపొందించాలని కూడా తలపెట్టబడింది

అభ్రకం ఎగుమతులకు కొత్త మార్కెట్లు చూడడానికి దేశీయవాడకాన్ని పెంపొందించడానికి తీసుకోదగు చర్యలను గురించి కూడా యీ సలహా సంఘం పరిశీలన జరపాలని సూచించబడింది.

కోలారు బంగారు గనులవద్ద భారత ప్రభుత్వం డిగ్రీ స్థాయిలో లోహగని విజ్ఞాన సంస్థను నెలకొల్పాలని మైసూరుప్రభుత్వం సూచించింది.

ఖనిజ వ్యవహార సలహా సంఘం 1959 జనవరిలో నెలకొల్పబడింది.

కేరళ గవర్నర్ శ్రీ గిరికి కానబెరా నౌకలో సత్కారం

కొచ్చిన్, ఆగస్టు 2

సుహృద్భావ సూచకంగా కొచ్చిన్‌ను నాలుగురోజుల పాటు సందర్శించే నిమిత్తం అమెరికన్ క్రూయిజర్ నౌక యు. ఎస్. ఎస్. కాన్‌బెరా నిన్న ఉదయం యిక్కడకు చేరింది. కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఆ నౌకను దర్శించి ఒడ్డుకు చేరుకోగానే వందనసూచకంగా 17 శతఘ్నులు పేల్చారు.

అమెరికా అట్లాంటిక్ క్రూయిజర్ దళం కమాండింగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ జాన్ మాక్నే ఫేలర్, ఆ క్రూయిజర్ నౌక కమాండర్ కెప్టెన్ వాల్టర్ హెచ్. జామ్ బెర్జెర్ గవర్నరుకు స్వాగత మిచ్చారు. నౌకపై జరిగిన మధ్యాహ్నపు విందులో శ్రీగిరి గారు ప్రధాన అతిథిగా ఉన్నారు. ఆయన గౌరవార్థం అడ్మిరల్ ఫేలర్ కెప్టెన్ జామ్ బెర్జెర్ కేరళ గవర్నర్‌కు, కొచ్చిన్ సేవక్ జేన్ కమాండింగ్ ఆఫీసరు కమొడోర్ ఆర్. ఎస్. డేవిడ్‌కు చెరిఒక ఫలకాన్ని బహూకరించారు. ఆ విందులో పాల్గొన్న ప్రముఖుల్లో కమొడొర్ డేవిడ్ కూడా ఉన్నారు.

అడ్మిరల్ ఫేలర్ కూ, ఆయన పతాక నౌక సిబ్బందికీ కుక్రవారం మధ్యాహ్నం పౌరసన్మానం జరుపదామనుకుంటున్నట్లు అధికారులు తెలియజేశారు.

మలబార్ హోటల్లో నిన్న సాయంత్రం అడ్మిరల్ ఫేలర్, కెప్టెన్ జామ్ బెర్జర్ ప్రభృతి 12 మంది నౌకాధికారులకు రోటరీక్లబ్ విందుచేసింది. రోటరీక్లబ్ ప్రెసిడెంటు శ్రీ కేరళవర్మ ఆ అధికారులను పరిచయం చేశారు. మాజీ ప్రెసిడెంటు శ్రీ ఎస్. ఎస్. కాదెర్ వారికి స్వాగత మిచ్చారు. రెజిజరర్ శ్రీ పి. ఎల్. నాయర్ వందన సమర్పణతో ఆ విందు ముగిసింది. ఆ సందర్భంలో అడ్మిరల్ ఫేలర్ ప్రసంగిస్తూ "అమెరికాలో భారతీయ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నత విద్య నభ్యసిస్తుండటం నాకెంతో ఆనందాన్ని కలిగించింది. భారతదేశం, అమెరికాల మధ్యసంబంధాలుప్రగాఢమవటానికి విద్యార్థి వినిమయం కంటే ఉత్తమమార్గం వేరొకటి లేదనిహృదయపూర్వకంగా విశ్వసిస్తున్నాను" అన్నారు. విమ్మట సాయంత్రము వెల్లింగ్టన్ ద్వీపంలో నేవల్ ఆఫీసర్ల భోజనగృహంలో భారత నౌకాదళాధికారులు కాన్‌బెరా అధికారులకు సన్మానం చేశారు. అడ్మిరల్ ఫేలర్ కెప్టెన్ జామ్ బెర్జర్ గౌరవార్థం కమొడోర్ డేవిడ్ విందు చేశారు. ఆ విందుకు హాజరయిన ప్రముఖ అధికార్లలో మద్రాసులో అమెరికన్ కాన్సల్ జనరల్ డాక్టర్ థామస్ డబ్ల్యు. సైమన్స్ కూడా వున్నారు. ఆ నౌక సందర్శన సందర్భంలో డాక్టర్ సైమన్స్ మద్రాస్ నుంచి నిన్నవచ్చారు.

మట్టంచేరి చానెల్‌లోలంగరువేయబడిన ఆ అమెరికన్ మినిల్ క్రూయిజర్‌ను కేరళ హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ఎమ్. ఎ. అన్సారీ నిన్న సందర్శించారు. నిన్నరాత్రి ఆ 6778 అడుగులు పొడవుగల నౌకను దీప తోరణాలతో కన్నుల పండుగగా అలంకరించారు. ఈ కార్యక్రమాలతోపాటు. ఆ నౌకకు చెందిన 18పండలమంది ఆఫీసర్లు: నావికులు ఒడ్డుకువెళ్ళి వివిధ ప్రదేశాలను తిలకించారు. వలసిన వస్తువులు కొనుక్కొన్నారు. సాఫ్ట్ బార్ ఆడారు.

బ్రిటన్‌నుంచి భారత దేశానికి విమానాల యంత్రాలు

లండన్, ఆగస్టు 2

నేలమీద విమానాలను లాగడానికి పనికివచ్చే "టాస్క్ మాస్టర్" ట్రాక్టర్లను సప్లయిచేయవలసినదిగా హాడ్డర్స్ ఫీల్డ్ (ఇంగ్లండ్)లోని డేవిడ్ బ్రౌన్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్‌ను భారత వైమానిక, నౌకాదళాలుకోరినవి ప్రత్యేక "యుస్లేడ్"లను అమర్చిన డేవిడ్ బ్రౌన్ 50-టి డి ట్రాక్టర్ ట్రాక్టర్లు రెండింటినిసప్లయిచేయవలసినదిగా కూడా పైన వివరించిన రెండు శాఖలూ కోరినవి.

అనూరిన్ బెవన్ స్మారకదినోత్సవం

బ్రిటన్ లేబర్ పార్టీ ఉపనాయకుడు అనూరిన్ బెవాన్ స్మారకదినోత్సవం వెస్టమిన్‌స్టర్ ఆబేలో జూలై 26 వ తేదీన జరిగినది. లండన్‌లోని భారత హైకమీషనరు శ్రీమతి విజయ లక్ష్మీ పండిట్. కామన్ వెల్తు దేశాల నుంచి వచ్చిన, ఇతర ప్రతినిధులూ, దక్షిణ వేల్స్‌నుంచి వచ్చిన బొగ్గుగనుల కార్మికులూ పాల్గొన్నారు. ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్, లేబర్ పార్టీ నాయకుడు శ్రీ గెయిట్ స్కెల్, తదితరులు కూడా వచ్చారు.

అసభ్యమైన వ్రాతలకు పూనుకొనే పత్రికలు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుల త్రీవవిమర్శ

హైద్రాబాద్, ఆగస్టు 2

ప్రజాజీవనముపై అసభ్యకర వ్రాతలకు పూనుకొనే పత్రికల్ని నేటి ఉదయము ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు త్రీవముగా విమర్శించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ముఖ్యమైనదనీ, అందువలన బాధ్యతగలపత్రిక ప్రజాభిప్రాయాన్ని సక్రమపంథాలో క్రోడీకరించడానికి ప్రయత్నించాలనీ ముఖ్యమంత్రి ఉద్బోధించారు. మన అంతిమ లక్ష్యమైన శ్రేయో రాజ్యస్థాపనకు సిద్ధపాతమైన పత్రికలు అభివృద్ధి చెందటము అవసరమన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు సంపాదకత్వములో వెలువడుతున్న "సంజయ" వారపత్రిక ప్రథమ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ అలా అన్నారు. ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహిస్తూ సంజయతెలుగు దినపత్రికగాఅవతరించాలనీ, రాష్ట్రానికి అనేక వార్తా పత్రికలు కావాలనీ అన్నారు శ్రీ అల్లూరి యీ సందర్భములో ప్రసంగిస్తూ అసభ్యకరమైన వ్రాతలకు పూనుకొనే పత్రికలు మరేరాష్ట్రంలో కంటె ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ఉన్నవన్నారు. పత్రికా స్వాతంత్ర్యము పేరుతో యీ "ఎల్లో జర్నలిజం" ప్రజలకు చాల హానిచేస్తుందన్నారు.

శ్రీ నాగేశ్వరరావుకు పత్రికా రచనలోగల అనుభవాన్ని ప్రస్తుతిస్తూ పై ముగ్గురూ పత్రికా పురోభివృద్ధిని ఆకాంక్షించారు.

శ్రీ తాపీ ధర్మారావు, కోదాటి నారాయణరావుకూడ ప్రసంగించిన తరువాత శ్రీ నాగేశ్వరరావు జవాబిస్తూ దేశోద్ధారక స్వర్గీయ నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్రపత్రిక వారపత్రికను నిర్వహించిన ఆదర్శాలతో తనపత్రికను నడుపుతానన్నారు.

సంజయ వార్షికోత్సవ సంచికను శ్రీ సంజీవయ్య విడుదల చేశారు. ఈ సందర్భములో పత్రిక ముద్రణకు శ్రీపతి ప్రింటింగ్ ప్రెస్‌కు ఈ అల్లూరి ప్రారంభోత్సవము చేశారు.

హిందీవిషయమై రాష్ట్రపతి ఉత్తర్వు

నెహ్రూ హామీకి ప్రమైనా భిన్నంగాఉంటేమార్చుకోవాలని విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 2

రాష్ట్రపతి రాక సందర్భంగా నల్లజండాల ప్రదర్శనకు పూనుకోవలదని మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం ద్రావిడ మున్నేత్ర కజగంకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి ఉత్తర్వు హిందీ విషయమై నెహ్రూ హామీకి భిన్నంగా ఉంటే దానిని మార్చుకోవలసిందని రాష్ట్రప్రభుత్వము కేంద్రాన్ని కోరుతుందన్నారు.

రాష్ట్ర అవినీతి నిరోధక సంఘం

ప్రత్యేక అధికారిగా శ్రీ విజయరంగంనాయుడు నియామకం

హైద్రాబాద్, ఆగస్టు 2

న్యూఢిల్లీ ఇంటలిజెన్స్ బ్యూరో డిప్యూటీ డైరెక్టరు పదవినుండి విరమణ పొందిన పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. విజయరంగంనాయుడు (ఐ. పి. ఎస్.), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తలపెట్టిన అవినీతి నిరోధక సంఘం ఏర్పాటుకు తగిన నియమావళిని రూపొందించుటకు ప్రత్యేక డ్యూటీ మీద నియుక్తులైనారు.

శ్రీ కొండా వెంకటప్పయ్య వర్ధంత్యుత్సవము

పామర్రు, ఆగస్టు 2

యావదాంధ్ర దేశమందు దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులు వర్ధంత్యుత్సవమును ఆగస్టు 15 వ తేదీని జరుపవలసి

ప్రపంచ సమితిలో నానాటికి పెరుగుతున్న స్వతంత్ర దేశాలు

న్యూయార్క్, ఆగస్టు 2

స్వాతంత్ర్య సిద్ధి పొందే రాజ్యాల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండటంచేత, బహుశా రాబోయే సంవత్సరాల్లోనే సమితి సభ్య రాజ్యాల సంఖ్య నూరుకు మించిపోవచ్చునని ఇక్కడి అధికారులు భావిస్తున్నారు.

ఈ ప్రపంచ సంస్థలో ప్రస్తుతం సభ్యత్వం ఉన్న 82 రాజ్యాలతో మరికొన్ని నూతన స్వతంత్ర రాజ్యాలు 1960 లోనే చేరవచ్చును.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో ప్రారంభమయిన జాతీయ స్వాతంత్ర్య తృష్ణ మహా వేగంతో పురోగమిస్తున్నది. దాని ప్రభావం ప్రపంచంలో ఇంచుమించు అన్ని దేశాల్లోనూ కనిపిస్తున్నది.

కమ్యూనిస్టు ఆధీనంలో ఉన్న ప్రాంతాలలో మాత్రం అది తిరుగుముఖం పట్టింది.

1944 నుంచీ ఒకప్పుడు పరాధీనతలో ఉన్న 24 దేశాలు ముఖ్యంగా శాంతియుత సంప్రతింపుల ద్వారా స్వయం నిర్ణయ హక్కును సంపాదించుకొన్నవి. ఇంకా ఎన్నో స్వతంత్ర రాజ్యాలు ఆవిర్భవించబోతున్నవి.

ఆ 24 స్వతంత్ర రాజ్యాల్లో సుమారు 79 కోట్ల ప్రజలు తాము సుఖంగా జీవించేటందుకు తగిన రాజకీయ, ఆర్థిక, సాంఘిక విధానాలను స్వయంగా నిర్ణయించుకొనే హక్కు సంపాదించుకొన్నారు.

దీనికి విరుద్ధంగా ఇదే సమయంలో సైనో – సోవియట్ కూటమిలోని 14 దేశాలు తమ స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకొన్నవి. కమ్యూనిస్టుచైనాతో కలుపుకొని సుమారు 81 కోట్ల మంది ప్రజలు స్వతంత్రత కోల్పోయినారు.

ఆధునిక స్వాతంత్ర్యోద్యమం తొలుదొల్త మధ్య ప్రాచ్యంలో ప్రారంభమయింది. ఇంచుమించు మరుక్షణమే అది ఆసియాకు విస్తరించింది. ఈనాడు అది ఆఫ్రికాలో కేంద్రీభవించింది. ఈ సంవత్సరాంతానికి ఎనిమిది రాజ్యాలు సర్వసత్తాక ప్రతిపత్తిని సంపాదించబోతున్నవి.

వాస్తవంగా 1960 ప్రాంతాలాన్ని "ఆఫ్రికన్ దశాబ్దం"గా భావించేవారిక్కడ ఉన్నారు.

అంతర్జాతీయ సంస్థల వ్యవహారాలు చూచే అమెరికా విదేశాంగ శాఖ అసిస్టెంటు సెక్రటరీ ఫ్రాన్సిస్. ఓ. విల్కిన్స్ ఈ విషయమై ఇట్లా అన్నారు.

"వచ్చే కొద్ది సంవత్సరాలలో ఆఫ్రికాలో నూతనముగా యేర్పడే స్వతంత్ర రాజ్యాల సంఖ్య ప్రపంచ చరిత్రలో అదే సమయంలో ఏ ప్రాంతంలో నయినా ఏర్పడే స్వతంత్ర రాజ్యాల సంఖ్యకంటే ఎక్కువ ఉంటుందని చెప్పనగును".

"కొన్ని సంవత్సరాలలో సమితిలో ఆఫ్రికన్ రాజ్యాలు, గరిష్ఠ ఏకప్రాంతీయ బృందంగా తయారవుతవి".

కొద్ది సంవత్సరాలకు పూర్వమే అంటే 1951 ప్రాంతాన ఆఫ్రికాలో నాలుగు స్వతంత్ర రాజ్యాలు మాత్రమే ఉండటం గర్వకారణంగా చెప్పుకొనేవారు. కాని, ఈనాడు వాటి సంఖ్య 11 వరకూ పెరిగింది. ఆఫ్రికా అభ్యుదయానికిదొక తార్కాణం.

పశ్చిమ ఆఫ్రికాలో ఫ్రెంచి యాజమాన్యం క్రింద సమితి ధర్మ కర్తృత్వ ప్రాంతంగా ఉండి జనవరి మొదటి తేదీనాడు స్వతంత్ర రాజ్యమయిన కెమరూన్ ఈ ప్రపంచ సంస్థలో 83 వ సభ్య రాజ్యంగా చేర్చుకోబడింది.

ఫ్రెంచి యాజమాన్యం క్రింద సమితి ధర్మ కర్తృత్వ ప్రాంతంగా ఉండి ఏప్రిల్ 27 వ తేదీని సర్వసత్తాక ప్రతిపత్తి సంపాదించుకొన్న టోగో రిపబ్లిక్ సమితిలో 84 వ సభ్య రాజ్యమవుతుందని భావిస్తున్నారు.

కాంగో, సోమాలియా, నైజీరియా, మలగాసీ రిపబ్లిక్ (మడగాస్కర్) సెనెగాల్, సూడాన్ మాలీ ఫెడరేషన్‌కు ఈ ఏడాది సమితి సభ్యత్వం మంజూరు చేస్తారని కూడా అనుకొంటున్నారు.

అదనపు భావిలో మరో మూడు సమితి ధర్మ కర్తృత్వ ప్రాంతాలకు స్వాతంత్ర్యం సిద్ధించవచ్చు. అవి ఏమంటే బ్రిటిష్ పాలనలో ఉన్న టాంగనీకా, బ్రిటిష్ కామెరూన్స్, బెల్జియం పరిపాలిస్తున్న రూండా ఉరుండీ.

వాస్తవానికి, రూండా ఉరుండీ సర్వసత్తాక ప్రతిపత్తి విషయమై ఒక సమితి బృందం ఇటీవలనే స్వయంగా ఆ దేశం సందర్శించి పరిశీలనలు గావించింది.

ఆ రాజ్యాలన్నింటికీ సమితి సభ్యత్వం లభించే హామీ ఇవ్వబడింది. సమితిలో వాటిని చాల రాజ్యాలు బలపరుస్తున్నవి. స్వేచ్ఛా ప్రపంచంలోనూ కమ్యూనిస్టు దేశాల్లోనూ స్వయం పరిపాలనను సమర్థించే వాటిలో ప్రముఖ స్థానం వహిస్తున్న అమెరికా ఆఫ్రికా రాజ్యాలకు సమితి సభ్యత్వం రావాలని కోరుతున్నది.

మొత్తంమీద ఈ పరిస్థితికి 1944 నాటి పరిస్థితికి చాల వ్యత్యాసం ఉంది. కమ్యూనిస్టేతర ప్రపంచంలో ఆధునిక స్వాతంత్ర్య తృష్ణ బయలుదేరింది ఆ సంవత్సరంలోనే. సిరియా, లెబనాన్లకు స్వయం పరిపాలనాధికారాన్ని ఫ్రాన్సు మంజూరు చేయటంతో అది ప్రారంభమయింది. అదే సమయంలో సోవియట్ యూనియన్ కొన్ని స్వతంత్ర రాజ్యాలను తన ఉపగ్రహాలుగా మార్చ నారంభించింది. ఆ ఏడాదే ఐస్‌ల్యాండ్ డెన్మార్కు నుంచి తెగతెంపులు చేసుకొని రిపబ్లిక్ రాజ్యంగా రూపొందింది.

యుద్ధం ముగిసిన తక్షణమే స్వాతంత్ర్యోద్యమానికి అమెరికా ఎంతో దోహదం చేకూర్చింది. 1946 లో అది ఫిలిప్పీన్స్‌కు స్వాతంత్ర్యం మంజూరు చేసింది.

1934 లో అమెరికా కాంగ్రెసు రూపొందించిన చట్టం మూలముగా ఆనాటికి ఫిలిప్పీన్స్‌కు స్వాతంత్ర్యం లభించింది.

తర్వాతి సంవత్సరాల్లో, ఈజిప్టులో సిరియా విలీనమై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌గా అవతరించింది. 16 సంవత్సరాల కాలంలో భారతదేశం, బర్మా, కంబోడియా, కామెరూన్, సింహళం, ఘానా, గినియా, ఇండొనీషియా, ఇజ్రేల్, జోర్డాన్, కొరియా రిపబ్లిక్, లావోస్, లిబియా, మలయా, మొరాక్కో, పాకిస్తాన్, సూడాన్, టాగో రిపబ్లిక్, ట్యూనీసియా, వియత్నాం దేశాలు సర్వ స్వాతంత్ర్యం సంపాదించుకొన్నవి.

సమితి ధర్మ కర్తృత్వం క్రింద ఇటాలియన్ వలసగా ఉన్న ఇరిట్రియా ప్రతిపత్తిలో కూడా మార్పు వచ్చింది. 1952 లో ఇరిట్రియా 68 సభ్యులుగల శాసన సభను ఏర్పాటు చేసుకొని, దానిని ఇతియోపియాతో సమాఖ్యగా ఉన్న స్వతంత్ర రాజ్యంగా సమితి కమిషన్ రూపొందించిన రాజ్యాంగ చట్టాన్ని ఆమోదించింది.

1952 మొదలు 1954 లోగా, ఫ్రాన్స్ ఫ్రెంచి ఇండియాగా బంగాళాఖాతం వైపున పరిగణింపబడే అయిదు వలసలను భారతదేశానికి అప్పగించింది.

19 వ శతాబ్దపు హంగరీ దేశభక్తుడు లాసాజ్ కోసల్ ఇలా వ్రాశాడు:

"స్వాతంత్ర్యోద్యమానికీ, మానవ విధి బలానికీ అవినాభావ సంబంధం ఉంది. ప్రపంచంలో ఏ మూల స్వాతంత్ర్యం సిద్ధించినా, క్రమేణా దానిని వాంఛించే వారందరి శ్రేయస్సుకు అది తోడ్పడుతుంది". ఈ సత్యం గత రెండు దశాబ్దాలలో నిరూపింపబడినంతగా మరే కాలంలోను జరిగి ఉండలేదు.

అమ్మకం ప్రకటన

రాజూరా సబ్‌డివిజన్‌లో గల ప్లాంటింగ్‌కోప్స్ మరియు కొద్ది పాటి అడవి వుత్పత్తులను 1960 ఆగస్టు 8 తేదీనుండి 18 తేదీ వరకు పరోజునైన చాందా వద్ద బహిరంగ వేలములో అమ్మబడును. కొనదలచిన వారు అమ్మకపు జహిర్‌నామ మరియు ఇతర వివరములకొఱకు సబ్‌డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, రాజూరా సబ్‌డివిజన్ రాజూరా (మానిక్‌ఘర్) మహారాష్ట్ర స్టేట్ అడ్రసుతో సంప్రదించవలెను.

సబ్‌డివిజనల్ ఫారెస్టుఆఫీసర్

రాజూరా సబ్‌డివిజన్.

దక్షిణ భారతంలో చర్మ వ్యాపారం

మంచి భవిష్యత్తుకలదని అమెరికన్ వణిక్ప్రముఖుని ఆశాభావం

మద్రాసు, ఆగస్టు 2

భారతదేశంనుంచి అధికంగా మేక, గేదె చర్మాలను దిగుమతి చేసుకొంటున్న ప్రముఖ అమెరికన్ సంస్థ లోవెన్‌గార్డు అండ్ కంపెనీకి చెందిన శ్రీ రిచర్డు లోవెన్‌గార్డు మద్రాసు నగరంలో మూడు వారాలపాటు చర్మపరిశ్రమకు సంబంధించిన ప్రముఖ ఎగుమతిదార్లను, ప్రభుత్వోద్యోగులను కలుసుకొన్నాడు.

ఇండియా-పాకిస్తాన్, అర్జంటీనా, బ్రెజిల్, ఐరోపాలనుంచి అమెరికా చర్మాలను దిగుమతి చేసుకొంటున్నదనీ, ఐతే వీటిల్లో ఎక్కువగా ఎగుమతి చేసే ప్రదేశాలలో దక్షిణభారత దేశానిదే పైచెయ్యి అని శ్రీ లోవెన్‌గార్డు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశాడు.

"దక్షిణ భారత దేశానికి చెందిన మేక, గేదె మొదలైన జంతు చర్మాలు శ్రేష్ఠమైనవి. వాటిని ఎగుమతి చేసేవారు వాటి నాణ్యతను పెంపొందింపజేసి, ఎగుమతుల స్థాయిని కొనసాగించినట్లయితే అమెరికన్ చర్మాల దిగుమతుల్లో మద్రాసు ప్రముఖ స్థానం వహించగలదు. తోళ్ళ దిగుమతిపై అమెరికాలో ఎలాంటి ప్రతిబంధకాలు లేవు. కనుక యీ సదవకాశాన్ని ఎగుమతిదారులు వినియోగించుకోవాలి. వ్యాపారము అభివృద్ధి అయితే అది ఉభయ దేశాలకు శ్రేయోదాయకంగా ఉంటుంది" అన్నారాయన.

అమెరికన్ మార్కెటులో భారతీయ చర్మాలకు ముందు ముందు గిరాకీ పెరుగుతుందని ఆయన భావిస్తున్నాడు. తన దేశానికి దిగుమతి అయిన చర్మాల్లో 85 శాతానికిపైగా తన సంస్థే కొనుగోలు చేసుకుంటున్నదనీ, గత 30 సంవత్సరాలుగా దక్షిణ భారతదేశం నుంచి చర్మాలను దిగుమతి చేసుకుంటున్నదనీ ఆయన అన్నాడు.

1952 లో కూడా శ్రీ లోవెన్‌గార్డు భారతదేశసందర్శించాడు.

స్నేహ విశ్వవిద్యాలయానికి 10,000 దరఖాస్తులు

మాస్కో, ఆగస్టు 2

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రజలు, ప్రభుత్వ వర్గాలు, వ్యక్తులు కోరినమీదట సోవియట్ ప్రభుత్వం స్థాపించిన స్నేహ విశ్వవిద్యాలయంయొక్క అడ్మిషన్ కమిషన్ ఆగస్టు ఒకటవ తేదీనుండి పనిచేయటం ప్రారంభించింది. ప్రపంచంలోని వివిధ దేశాలనుండి 10,000 కు పైగా స్నేహ విశ్వవిద్యాలయానికి దరఖాస్తులు వచ్చాయి.

ఈ సంవత్సరం 500 మంది యీ విశ్వవిద్యాలయంలో చేర్చుకొనబడుతారు. రాబోయే సంవత్సరాల్లో యీ సంఖ్య 3,000-4,000 కు పెరుగుతుంది. ఇంజినీరింగు, గణిత శాస్త్రం, వైద్య శాస్త్రం, భాషా తత్వ శాస్త్రం, వ్యవసాయ శాస్త్రం, న్యాయ శాస్త్రం, తదితర విషయాల్లో ఇక్కడ ఉన్నత శిక్షణ యివ్వబడుతుంది.

సోవియట్ రాజధానికి నైరృతి దిశలోఉన్న ఒక ఏడంతస్థుల భవనంలో యీ విశ్వవిద్యాలయంఉంటుంది.

ప్రభుత్వోపాధ్యాయ సంఘ ఎన్నికలు

కమలాపురం, ఆగస్టు 2

సీనియర్ బేసిక్ పాఠశాల మొగుళ్ళపల్లి తా॥ పర్కాల్ ఆవరణములో శ్రీ సుదర్శన్ రెడ్డి (ప్ర. ఉ. అంకుశాపూర్) అధ్యక్షతన ఈ దిగువ కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడినది:

అధ్యక్షులు సి హెచ్. రాజభద్రయ్య (సీనియర్ బేసిక్ పాఠశాల - మొగుళ్ళపల్లి తా॥ పర్కాల్), ఉపాధ్యక్షులు: యస్. లక్ష్మయ్య (ఎస్. బి. ఎస్. జూకల్లు), కార్యదర్శి: మహ్మద్ నవాబ్ అలి, స. ఉ. గారు (ఎస్. బి. ఎస్. మొగుళ్ళపల్లి), సంయుక్త కార్యదర్శి: సి. సూర్యనారాయణరెడ్డి (కుందనపల్లి) కోశాధిపతి: సి. రామచంద్రారెడ్డి (నవాబ్‌పేట).

క్రీడారంగం:

ఆంధ్రుల అభిమాన ఆట బాడ్మింటన్

శ్రీ ఏకె వెంకట సుబ్బారావు

ఆంధ్రుల అభిమాన ఆటలలో ఒకటి బాడ్మింటన్ ఆట. బాడ్మింటన్‌ను పటిల్ కాకి బాడ్మింటన్ అని అంటారు. కాని ఆంధ్రుల అభిమాన ఆట బాల్-బాడ్మింటన్ ఆట. ఈ ఆట పుట్టుక దక్షిణ భారతదేశంలో తంజావూరులో. ఈ ఆట మొన్న మొన్నటి వరకూ దక్షిణ భారతంలో మాత్రమే ప్రచారంలోవున్నది. ఇప్పుడిప్పుడే ఉత్తర భారతదేశంలోకూడా ప్రచారమవుతున్నట్లు కనుపిస్తున్నది. పటిల్ కాక్ బాడ్మింటన్ కన్న ఈ ఆట చాలా ముచ్చటగా వుంటుంది. ఈ ఆటలో జట్టు కలయిక, బంతివేగం, వేగంతోకూడిన తెలివి కనబడుతవి. మన ఆంధ్రరాష్ట్రంలో పల్లెలనుంచి బస్తీలవరకూ ఈ ఆటను ఎరుగని వారే వుండరు. క్రికెట్ ఆటలో శ్రీ సి. కె. నాయుడు, చెదురుగుడు ఆటలో శ్రీ అంకినీడు, హాకీలో ధ్యాన్‌చంద్ అను వారలు ఎలా జ్ఞప్తికి వస్తారో బాల్-బాడ్మింటన్ ఆటఅనగానే శ్రీపిచ్చయ్య తలపుకి వస్తారు. ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా పర రాష్ట్రాలలో ప్రచారము కావడానికి కారకులు మన ఆంధ్రులే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీసుకున్నట్లయితే బాడ్మింటన్ ఆటగాళ్లు వేల సంఖ్యమీదవున్నారని చెప్పవచ్చు. ప్రతి పల్లెలో నూ బాడ్మింటన్ ఆటల పోటీలు నిర్వహిస్తూ పెద్ద పెద్ద ఆటగాళ్ళను ఆహ్వానించి పల్లెప్రజలు వారి ఆటను చూచి ఆనందించేవారు.

మద్రాసు రాష్ట్రమునకు చెందిన తంజావూరు జిల్లాలో ప్రారంభించబడిన బాడ్మింటను ఆటను 50 సంవత్సరాల క్రితంనుండి ఆడుచుండెడివారు. మన ఆంధ్ర ఆటగాళ్లు 1925 నుండి 29 వరకూ దక్షిణ భారతదేశంలో ఏ జట్టు చేతనూ ఓడించబడలేదు. ఆరోజులలో కాశి బ్రదర్స్ (రామచంద్రపురం) జట్టు ప్రఖ్యాతిగాంచింది. ఆ జట్టులో స్వర్గీయ కాశి విశ్వనాథం, శ్రీ యస్. రామలింగం మొదలియార్ (ప్రస్తుత నివాసం రాజమండ్రి), శ్రీ యస్. శంకర్, శ్రీ యస్. నారాయణరావు మరియు శ్రీ బళ్ళా అప్పారావులు కీర్తిగడించారు. ఆరోజులలోనే కీర్తి గడించిన ఆటగాళ్ళలో శ్రీ టి. రామలింగస్వామి, శ్రీ యం. బాలచంద్రరావు "బాచి", శ్రీ డి. నారాయణరావు, శ్రీ అన్నాబత్తుల సత్యనారాయణ, శ్రీ వసంగి నాగేశ్వరరావు, శ్రీ వట్టూరి హనుమంతరావు, శ్రీ యర్రంసెట్టి కృష్ణారావు (ప్రస్తుతం నరసరావుపేట కాలేజీ ఫిజికల్ డైరెక్టరు) ముఖ్యులు.

చాలా సంవత్సరముల కృషి ఫలితముగా 1953వ సంవత్సరము అఖిల భారత బాల్-బాడ్మింటన్ సంస్థ ఏర్పడ్డది. అఖిలభారత స్పోర్ట్స్ సంస్థవారు బాల్-బాడ్మింటన్ ఆటకు సభ్యత్వము ఇచ్చుటకు నిరాకరించారు. ఈ ఏడాది వరకూ యివ్వలేదు. ఈ విషయములో శ్రీ కోటా రామస్వామి (అఖిలభారత బాల్-బాడ్మింటన్ సంస్థ అధ్యక్షులు) చేస్తున్న కృషి ప్రశంసనీయము. వారు పటిల్-బాడ్మింటన్ వారిద్వారా దరఖాస్తు పంపుమని సలహా యిచ్చారు. ఈ ఆట, ఆ ఆట వేరు అని బాల్-బాడ్మింటన్ సంస్థవారు సలహాకూడా యిచ్చారు.

ప్రభుత్వమఖిలభారత బాల్-బాడ్మింటన్ వారు పోటీలు 1955వ సం॥రం హైదరాబాద్‌లో జరిపారు. ఈపోటీలు లీగ్ పద్ధతిలోనే నడిచాయి. ఆ సంవత్సరము పురుషుల పోటీలలో ఐదు రాష్ట్రములున్నూ, స్త్రీల పోటీలలో మూడు రాష్ట్రములున్నూ పాల్గొన్నవి. అందు పురుషులలో ప్రథమ స్థానము హైదరాబాదువారికి, ద్వితీయ స్థానం మద్రాసువారికీ, తృతీయ స్థానం ఆంధ్రులకు, చతుర్థ స్థానం మైసూరువారికి, పంచమ స్థానం కేరళవారికి వచ్చినవి. స్త్రీల పోటీలలో ప్రథమ స్థానము మైసూరు, ద్వితీయ స్థానం మద్రాసు వారికి, తృతీయ స్థానం హైదరాబాద్ వారికీ వచ్చినవి.

1956 వ సంవత్సరము రెండవ అఖిల భారత బాడ్మింటన్ పోటీలు మైసూరు రాష్ట్రంలో జరిగినవి. అందు పురుషుల పోటీలలో ఆరు రాష్ట్రములు, స్త్రీల పోటీలలో నాలుగు రాష్ట్రములు పాల్గొన్నవి. అనగా పురుషుల పోటీలలో బొంబాయి, స్త్రీలపోటీలలో కేరళరాష్ట్రమునూ క్రొత్తగా ప్రవేశించినవి. ఆ సంవత్సరము హైదరాబాదువారు పురుషుల ఛాంపియన్ షిప్‌ను నిలబెట్టుకొనగా మైసూరురాష్ట్రం, మద్రాసు రాష్ట్రములవారు రెండవ, మూడవ స్థానాల్ని ఆక్రమించారు. స్త్రీల పోటీలలో మైసూరువారిదే ప్రథమ స్థానం, మద్రాసు-హైద్రాబాదులవారు రెండవ, మూడవ స్థానాలను ఆక్రమించుకొన్నారు.

1957 వ సంవత్సరము మూడవ నేషనల్ బాల్-బాడ్మింటన్ పోటీలు మద్రాసులో జరిగినవి. అందు పురుషుల పోటీలలో ఎనిమిది రాష్ట్రాలు స్త్రీల పోటీలలో నాల్గు రాష్ట్రములు పాల్గొన్నవి. పురుషుల పోటీలలో ఆంధ్రజట్టు అన్ని రాష్ట్రములవారినీ నుజాయాసంగా ఓడించి మధ్యలో కేరళ జట్లుతో ఓటమి పొందింది. ఆంధ్ర-కేరళ జట్లుపై 25-29 మరియు 27 29 పాయింట్లతో ఓడిపోవలసి వచ్చింది. పాయింట్ల ప్రకారం ఆంధ్ర హైద్రాబాదు రాష్ట్రములు సరిసమముగా వుండుటచే మరల ఆడవలసి వచ్చింది. మొదట ఆంధ్ర-హైదరాబాదు జట్టును 15_29; 29-16; 29_28 పాయింట్లతో ఓడించింది. చివరి పోటీలో హైద్రాబాదు జట్టు-ఆంధ్ర జట్టును 20_29; 29-17 మరియు 29-28 పాయింట్లతో ఓడించి విజయపతాకాన్ని ఎగురవేసింది. ఆ సంవత్సరము ఆంధ్రజట్టువారికి దళ లేకపోయింది. చివరిగేము ఆంధ్ర నుజాయాసంగా గెలువవలసింది కాని చివరలో ఆంధ్ర ఆటగాడయిన శ్రీ నుందరసీడి వేణుగోపాలరావు ("కృష్ణ" అని పిలువబడును) లోపం చేయుటచే ఓటమి సంభవించింది. ఆంధ్రగేము బాలులో వుండగా (చివరిగేము) మంచి బంతి నెట్టుమీకిపచ్చిన దానిని శ్రీ వేణుగోపాలరావు చెడగొట్టుటచే, ఆంధ్రుల అయిదవచేయి అయిపోయింది. హైద్రాబాదువారికి సర్వీసునురావడం గేముచేయడం విజయలక్ష్మిని చేబట్టడం అన్నియూ ఒక్కమారు జరిగినవి. స్త్రీల పోటీలలో మైసూరువారే మూడవసారి విజయలక్ష్మిని చేబట్టారు. మద్రాసు రెండవ స్థానం ఆక్రమించింది. బాలుర పోటీలలో మూడు రాష్ట్రములు మాత్రమే పోటీచేసినవి. అందు కేరళ జట్టు జయించింది. మద్రాసు,-హైదరాబాదు రాష్ట్ర జట్లు రెండవ, మూడవ స్థానాలను ఆక్రమించినవి.

1958 వ సంవత్సరము నాల్గవ నేషనల్ బాల్-బాడ్మింటన్ పోటీలు కేరళ రాష్ట్రములో జరిగినవి. అందు పురుషుల పోలలో ఎనిమిది రాష్ట్రిటీజట్లు మరియూ రైల్వేల జట్టు, ఇండియన్ పోర్టు ట్రస్టు జట్లున్నూ పాల్గొన్నవి. స్త్రీల పోటీలలో క్రిందటి సంవత్సరాలలో పాల్గొన్న కేరళ, హైద్రాబాద్ మైసూరు, మద్రాసు, మరియు ఆంధ్ర జట్లు పాల్గొన్నవి. బాలుర పోటీలలో మద్రాసు, కేరళ, ఆంధ్ర, హైద్రాబాద్ రాష్ట్రములు పాల్గొన్నవి. పురుషుల పోటీలలో మద్రాసు రాష్ట్రము ఛాంపియన్ షిప్‌ను గెల్చుకొన్నది. స్త్రీల పోటీలలో నాల్గవ సారి మైసూరు రాష్ట్రమే గెలుచుకొన్నది. బాలుర పోటీలలో ఆంధ్ర జట్టు విజయము చేబట్టింది.

1959 వ సంవత్సరము డిసెంబరు 24 వ తేదీ భీమవరం (ఆంధ్ర)లో అయిదవ నేషనల్ బాల్-బాడ్మింటను ఛాంపియన్ షిప్ పోటీలు జరిగినవి. అందు పురుషుల పోటీలలో ఆంధ్ర, హైదరాబాదు, మద్రాసు, మైసూరు, కేరళ, వెస్టు బెంగాలు, బీహార్, మహారాష్ట్ర ఇండియన్ రైల్వేలు, దక్షిణ రైల్వేల జట్లు పాల్గొన్నవి. స్త్రీల పోటీలలో హైదరాబాదు, మద్రాసు, మైసూరు, మాత్రమే పోటీచేసినవి. బాలుర పోటీలలో మద్రాసు, ఆంధ్ర, మైసూరు బీహారు, రాష్ట్రములు మాత్రమే పోటీచేసినవి. అన్ని పోటీలు లీగ్ పద్ధతిలో (అన్ని జట్లు ప్రతి ఒక్క జట్టుతో పోటీ చేయడం) జరుపబడినవి. అందు పురుషుల పోటీలలో ఆంధ్ర జట్టు అఖండ విజయము గాంచింది. ఆంధ్ర జట్టు అన్ని పోటీలలోనూ విజయము గాంచింది. ఏవ్వరితోనూ ఓటమి సంభవించలేదు. రెండవ స్థానం రైల్వేలు, మూడవ స్థానం మద్రాసు, నాల్గవ స్థానం హైదరాబాదు ఆక్రమించినవి.

విజయము చేబట్టిన ఆంధ్ర జట్టులో పాల్గొన్న ఆటగాళ్ళు:- శ్రీ రాయుడు సూర్యనారాయణ (సెంటరు)నగరం నివాసి, శ్రీ నిల్లా వీరమల్లయ్య (రైట్-ఫ్రంట్) పెనుకొండ నివాసి; శ్రీ నుందరసీడి వేణుగోపాలరావు (లెఫ్ట్-ఫ్రంట్) అమలాపురం స్వగ్రామం. ప్రస్తుత నివాసం హైదరాబాదు, శ్రీ భావన్నారాయణ (రైట్-బ్యాక్) మరియూ శ్రీ రంగాచారి (లెఫ్ట్-బ్యాక్).

మైసూరు స్త్రీల జట్టు:- శ్రీమతి శామ్యూల్ జోసెఫ్: శ్రీమతి లక్ష్మీ కృష్ణమూర్తి శ్రీమతి సుశీలా రాజగోపాల్ (కాప్టెన్) శ్రీమతి రాజిమ్ రామే: శ్రీమతి కె. కమల, జయలక్ష్మి శేషాద్రి; మరియూ శాంత.

1958 సం॥ ఆంధ్ర రాష్ట్ర బాలుర జట్టు:- శ్రీయుతులు యమ్. సూర్యనారాయణ: సి. హెచ్. సోమేశ్వరరావు; జె. వి. భాస్కరకుమార్, పి. రాధాకృష్ణమూర్తి, ఐ. మునయ్య, జి. వెంకటరావు, ఏ. సత్తిరెడ్డి, ఆహాముదుల్లాఖాన్, మరియు సి. హెచ్. బుద్ధావతారంరాజు.

1958 సం॥ మద్రాసు రాష్ట్ర జట్టు (విజేతలు) శ్రీయుతులు యమ్. మారియప్ప (కాప్టెన్) జి. జోసెఫ్; యమ్. సుబ్బయ్యన్; జయపాల్ సింగ్; వి. సంతానస్వామి; మప్పిలియన్.

1956 సం॥ బెంగుళూరులో జరిగిన నేషనల్ పోటీలలో విజయము గాంచిన హైదరాబాదు జట్టు: శ్రీయుతులు జె. పిచ్చయ్య; యన్. వెంకటేశ్వరరావు, ముజాబిద్; అహమ్మద్ హుస్సేన్, హబీబ్, మెయిన్, దస్తగిరి.

1960 వ సం॥ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు హైదరాబాద్‌లో జరుగును. అయిదు సంవత్సరాలకే బాల్-బాడ్మింటన్ ఆట ఉత్తర భారతదేశమంతయూ వ్యాపిస్తున్నది. ఇంకొక రెండు, మూడు సంవత్సరాలలో ప్రతి రాష్ట్రమునూ ముందుకు రాగలదని ఆశిస్తున్నాను. దేశవ్యాప్తము చేయుటకై కృషిచేస్తున్న శ్రీ కోటా రామస్వామి (అధ్యక్షులు, అఖిలభారత బాల్-బాడ్మింటన్ సంస్థ)గార్ని అభినందించాలి. ఇప్పటికయినా అఖిలభారతస్పోర్ట్స్ కౌన్సిలు వారు చీకటినుంచి వెలుగులోకివచ్చి బాల్-బాడ్మింటన్‌కు కూడా సభ్యత్వము ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. అఖిలభారత బాల్-బాడ్మింటన్ సంస్థ కార్య నిర్వాహక వర్గం:- శ్రీ కోటా రామస్వామి. (అధ్యక్షులు) శ్రీ బి. యస్. గోవిందరాజులు నాయుడు (సెక్రటరీ) శ్రీ బి. యస్. అయ్యర్ (అసిస్టెంటు సెక్రటరీ) శ్రీ సి. కొండయ్య నాయుడు (కోశాధికారి).

యిస్మాయిల్‌పురంలో అమానుష చర్య

జోగిపేట, జులై 30

జోగిపేట ప్రభుత్వ వైద్యశాలలో ఇటీవల దౌర్జన్యానికి గురైన ఇరువురు చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన వివరాలు ఈ క్రింది విధంగా చెప్పారు:

నక్కల ధన్నారం (నారాయణఖేడ్ తాలూకా) సమీపంలోగల ఇస్మాయిల్‌పురం వతన్‌దార్లకు అక్కడి గ్రామ ప్రజలకు చాల దినముల తరబడి విభేదాలువుండి ఒకరితో ఒకరికి వైషమ్యం పెరిగి, పరాకాష్ఠవందుకొనిన ఫలితంగా జులై 26 న యీ వతన్‌దార్లు ఇరువురు సోదరులు తమ తల్లితో పాటు గ్రామ ప్రక్కన పంట చేలలో పనిచేయుచుండగా సుమారు పదుగురు వచ్చి వీరిపై దాడిచేసి అనేక దెబ్బలు కొట్టి దిగాక ఒక వ్యక్తియొక్క ముక్కును కోసివేశారు. ఇంకొకతనిని పడదొక్కి పైన కూర్చొని కత్తులతో కండ్లుపొడిచి వొకచేయి విరగగొట్టారు. ముసలమ్మ (తల్లి) నెత్తికి బలమైన గాయం తగిలింది. దౌర్జన్యపరులు పరారి అవుటకు ప్రయత్నించి సుమారు ఆరుమైళ్ళ దూరం నడచివెళ్ళి బస్సు ఎక్కుటకు ప్రయత్నించగా అదే బస్సులో వైద్యశాలకువచ్చుచున్న యీ గాయపడినవారు గుర్తించి నిందితులు వీరేనని కండక్టర్‌కు డ్రైవరుకు చెప్పగా వారిని అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌కు స్వాధీనపరచారు. గాయపడిన వీరు జోగిపేట వైద్యశాలలో చికిత్స పొందుచున్నారు.

(స్వ. వి.)

గుజరాత్ గవర్నర్ శ్రీ

నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్ బహద్దుర్ ఇటీవల హైద్రాబాద్‌కు విచ్చేసి వున్న సందర్భంగా జులై 29 వ తేదీన ఆంధ్రప్రదేశ్ గంగపుత్రసేవాసంఘము కార్యనిర్వాహక సభ్యులచే ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషియల్ వర్క్సు హాలులో పుష్పమాల అర్పించబడినది.

జిల్లాలలో రసాయనిక ఎరువుల పంపిణీ

క్రొత్త విధానపు వివరాలు, కృష్ణాజిల్లాలో పంపిణీ నిర్ణయాలు

హైద్రాబాద్, ఆగస్టు 2

రాష్ట్రంలో జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు ప్రవేశపెట్టాక జిల్లాలలో రసాయనిక ఎరువుల పంపిణీ వాటిద్వారా జరిగే పద్ధతిని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరు ప్రతి జిల్లాకు రావలసిన రసాయనిక ఎరువు కోటాను నిర్ణయిస్తారు. జిల్లాకు నిర్ణయింపబడిన ఎరువుల కోటాను ఆ జిల్లా పరిషత్తు యొక్క రెండవ స్థాయీ సమితి జిల్లా వ్యవసాయ శాఖాధికారి, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు, జిల్లా విక్రయ సంఘం (మార్కెటింగ్ సొసైటీ) అధ్యక్షునితోను సంప్రతించి జిల్లాలోని సమితి ప్రాంతాలకు, సమితులులేని ప్రాంతాలకు పంచుతుంది. ఈపంపిణీ మొత్తం పంట భూమి, వ్యవసాయ దారుల అవుసరాలు, పంటతీరు మున్నగు వాటినిబట్టి జరుగుతుంది. జిల్లా మార్కెటింగ్ సొసైటీ జిల్లా పరిషత్తుయొక్క రెండవస్థాయీ సమితి ఆమోదంతో రసాయనిక ఎరువులను సమితులకు, సమితులులేని ప్రాంతాలకు క్రింది విధంగా సరఫరా చేస్తుంది:

(1) పంచాయతీ సమితి ప్రాంతములో ఆ సమితియొక్క మొదటి స్థాయీ సమితి సహకార సంఘాల ద్వారా ఎరువులను పంచేటందుకు బాధ్యత వహిస్తుంది. (2) పంచాయతీ సమితులు లేనిచోట్ల జిల్లా పరిషత్తు యొక్క రెండవ స్థాయీ సమితి ఆ ప్రాంతంలోని సహకార సంఘాలకు ఎరువులు సరఫరాచేసి పంపిణీ బాధ్యత ఒప్పగిస్తుంది. వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్లు రైతుల

గ్రంథాలయోద్యమ జైత్రయాత్ర

నల్లగొండ జిల్లా గ్రంథాలయ మహాసభ సందర్భములో సూర్యాపేటలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం గారు, నేను కలుసుకొన్నప్పుడు జిల్లా గ్రంథాలయ సంఘాల ని ర్మా ణం వెన్వెంటనే జరిపించవలసిన ఆవశ్యకతను గూర్చి చర్చి చుకొంటిమి. శ్రీ నాగభూషణంగారు ఇందు నిమిత్తమై ఒక యాత్రా ప్రణాళికను తయారు చేసి చూపెట్టగానే "అబ్బా" అనుకొన్నాను. 9 మే నుండి జూన్ 3 వరకు మండు వేసవిలో వరుసగా 26 రోజులు పాత కారుపై ప్రయాణం, 10 జిల్లాలలో సంచారం, ఎన్నడో మరపుదిట్టిన పాత మిత్రులను సహచరులను కలుసుకోవడం, ఉన్నదీ లేనిదీ అనుమానముగా ఉన్న గ్రంథాలయాలను చూడడం, ఆశా పాశాలకు తావు లేని గ్రంథాలయోద్యమంలో కార్యకర్తలను ప్రోత్సహించి జిల్లా సంఘాలను నెలకొల్పడం, సంఘానికి యావజ్జీవ సభ్యులను చేర్చించడం మొదలైన ఇనుప గుగ్గిళ్ళవంటి కార్యక్రమం- ఇదంతా చూచి ఎట్లా జరుగుతుందా? అని ఆశ్చర్యపోయాను. సంచార మంతా ముగిసిన తర్వాత సింహావలోకనం చేస్తే కార్యక్రమం అనుకొన్న రీతిగా, అనుకొన్న దానికంటె జయప్రదంగా ఎట్లా ముగిసిందా? అని ఆశ్చర్యం వేస్తుంది.

హైదరాబాదులో సంఘ ప్రధాన కార్యాలయం నిమిత్తం బాలసరస్వతీ ఆంధ్ర భాషా నిలయమును అప్పగింతపెట్టుకునే విషయంలో జరుగుతూవున్న రాయబారాలకు స్వరూపం ఇవ్వవలెనను సంకల్పంతో ముందక్కడికి వెళ్ళాం. వెళ్లిన వేళా విశేషాన చర్చలు ఊహించిన దానికన్న ముందుగానే ముగిసి అనుకూల పర్యవసానం యేర్పడింది. వాత్ర కూతల చిత్తులు కూడ జరిగిపోయినవి. కార్యక్రమ విజయానికి ఈ శుభ పరిణామం గణపతి పూజ అనుకున్నాం. హైదరాబాదు నుండి సూర్యాపేటకు వచ్చాము. చిరకాల మిత్రులైన శ్రీ గోరుగంటి వెంకటనరసయ్యగారింటికి, లింగంపల్లి వారి కుమార్తె వివాహం నిమిత్తం వెళ్ళవలసి వచ్చింది. అక్కడ ఆయా చితముగా రు. 116/- విరాళం వారినుండి మాకు లభించింది. వరుని పక్షంనుంచి కూడ కొంత సహాయం లభింపజేయగలమని శ్రీ వెంకటనరసయ్యగారు వాగ్దానం చేశారు. ఈ వారి వాగ్దానం మాకెంతో ఉత్సాహాన్ని కల్గించింది. నల్లగొండ జిల్లా పర్యటనలో నలుగురు యావజ్జీవ సభ్యులు లభించినారు. ఈ కొద్దిపాటి పర్యటనలో లింగగిరి గ్రామంలో గ్రంథాలయ పునరుద్ధరణ జరిగినది.

ఖమ్మం జిల్లా పర్యటనలో మధిర యాత్ర చెప్పుకోదగ్గది. మధిర గ్రామంలో మిత్రులను తోటి గ్రంథాలయ సేవకులను కలుసుకొని మాట్లాడిన సందర్భములో స్థానిక గ్రంథాలయ నిర్వహణను లోకల్ లైబ్రరీ అథారిటీకి అప్పగించిన తర్వాత వచ్చే కష్ట నష్టాలను గురించి మధిర మిత్రులు చర్చించారు. వారి చర్చ పర్యవసానం నల్లగొండ జిల్లా గ్రంథాలయ మహాసభలో లోకల్ లైబ్రరీ అథారిటీ నిర్వహించే గ్రంథాలయాలకు స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని బలపరచింది. ఒక కమిటీ గ్రంథాలయాన్ని లోకల్ లైబ్రరీ అథారిటీకిచ్చినంత మాత్రాన స్థానికమైన ఉత్సాహం, జోక్యం చచ్చిపోరాదు. ఈ విషయంలో గ్రంథాలయ సేవకులు, పాఠకులు తగు జాగ్రత్త వహించవలసి ఉంది. మధిర మిత్రులతో సంభాషించే సందర్భములో హైద్రాబాదులో మన సంఘ భవన నిర్మాణం నిమిత్తం విరాళాలను సమకూర్చుట మధిరనుండే ఆరంభించవలసిందని స్థానికులు వారంతట వారే కోరారు. తెలంగాణాలో ప్రథమ గ్రంథాలయ మహాసభను జరిపిన కీర్తి మధిరవాసులకు దక్కింది. హైదరాబాదులో గ్రంథాలయ సంఘ భవనాన్ని నిర్మించటానికి తెలంగాణా నుండి తొలి విరాళం సమర్పించే అవకాశం కూడ మధిరకే దక్కింది. పెద్దలు శ్రీ కొమ్మా సీతారామయ్యగారు అనుగ్రహించిన రు. 1000/- ల విరాళం లాంఛన పూర్వకంగా గ్రంథస్థం చేశాం. మధిర తాలూకా తల్లాడ గ్రామంలో గ్రంథాలయాభిమానులతో కలసి స్థానిక గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడవలసినదిగ అర్థించగా వారందుకు ఇయ్యకొనుటయే గాక ఖమ్మం జిల్లా తొలి గ్రంథాలయ మహాసభను తల్లాడలో జరుపుటకు వాగ్దానం చేశారు. ఖమ్మంలో ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంఘం ఎన్నికలు జరిగినవి. తెలంగాణాలో మన సంఘాన్ని పరిచయంచేసిన ముఖ్యులలో ఒకరగు శ్రీ ఆకుల లక్ష్మీనారాయణగారు దీని కధ్యక్షులుగ ఎన్నికైనారు. మన పాతతోటి సేవకుడు కొమర్రాజు సత్యనారాయణరావు కార్యదర్శిగ ఎన్నుకోబడ్డాడు. ఖమ్మం జిల్లాలో గ్రంథాలయోద్యమం ప్రాముఖ్యమునుగడించుకోగల సూచనలు కనిపిస్తున్నవి.

ఖమ్మంనుండి ఒరంగల్లు జిల్లాలో ప్రవేశించినాము. ఒరంగల్లులో ఉన్న స్వల్ప వ్యవధిలో పట్టణంలోని పలువురు యువక కార్యకర్తలను కలసే భాగ్యం లభించింది. వీరందరు గ్రంథాలయోద్యమ రంగంలో దిగి పనిచేయడానికి ఉత్సాహంతో ము ం దు కు రావడం ఒక ప్రత్యేక విశేషం. ఒరంగల్లు జిల్లా గ్రంథాలయ సంఘానికి ఎన్నికలు జరిగి శ్రీ కాళోజీ రామేశ్వరరావుగారధ్యక్షులుగను, శ్రీ మంచెన సోమదేవ్ గారు కార్యదర్శిగను ఎన్నికైనారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ ఆకుల లక్ష్మీనారాయణగారు 23 వ తేదీనుండి చివరి వరకు మా యాత్రలో పాల్గొన్నారు.

ఒరంగల్లు జిల్లానుండి 26 వ తేదీ మధ్యాహ్నానికి కరీంనగరం చేరితిమి. జిల్లాలోని మారు మూలలనుండి కూడ కార్యకర్తలు సమావేశానికి రావడం కరీంనగరం ప్రత్యేకత. ఇక్కడ జరిగిన సమావేశంలో కార్యకర్తల గోష్ఠి దాదాపు 5 గంటలు జరిగింది. నుదీర్ఘమైన చర్చల తర్వాత జిల్లా సంఘం ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులుగ శ్రీ బి. సీతారామనాయుడుగారు, కార్యదర్శిగ శ్రీ బి. వెంకటరామారావుగారు, సహాయ కార్యదర్శిగ జిల్లా శాఖ గ్రంథాలయ భాండాగారి శ్రీ కె. దామోదరరావు, బి. ఏ. గారు ఎన్నుకోబడ్డారు. కరీంనగరు జిల్లా పర్యటన సందర్భములో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి సందర్శన భాగ్యం లభించింది. అతి పురాతనమైన ఈ ఆలయంలో శివకేశవులు అన్యోన్యంగా మెలగి భక్తుల సమష్టి మన్ననలను పొందడం ఒక గొప్ప విశేషం. ఈ క్షేత్రంలో ప్రాచీన దిగంబర జైన సాంప్రదాయాలకు చెందిన అనేక విగ్రహాలు దేవాలయావరణంలో చేర్చబడినవి. శ్రీ రాజరాజేశ్వర దేవాలయంతోపాటు గ్రామంలో అనేక పురాతన ఆలయాలున్నవి. మొత్తం మీద ఈ ప్రాచీన యాత్రాస్థలం ఈనాటికీ తెలంగాణాలోని దివ్య స్థలాలలో అగ్రగణ్యమైనది. దీని సగటు ఆదాయం సాలీనా నాలుగు లక్షల రూపాయలు. వేములవాడనుండి సిరిసిల్లకు వెళ్లితిమి. ఆంధ్రోద్యమానికి పూర్వంనుండి ప్రజా సేవలో శాకలు తీరిన వయోవృద్ధులు శ్రీ భూమయ్యగారిని దర్శించితిమి. వారు ప్రజా సేవలో ముఖ్యంగా గ్రంథాలయోద్యమ విషయంలో నేటికినీ కనబరచే శ్రద్ధాసక్తులు యువకులకు గుణ పాఠంగా ఉండదగినవి. సిరిసిల్లలో ఇద్దరు మిత్రులు సంఘ యావజ్జీవ సభ్యులుగ చేయటకంగీకరించిరి. సిరిసిల్లలోని లోకల్ లైబ్రరీ అథారిటీ వారి శాఖా గ్రంథాలయాన్ని చూచే అవకాశం లభించింది. లోకల్ లైబ్రరీ అథారిటీ పరిపాలనలో గ్రంథాలయాలు అనుభవించగల అత్యంత నికృష్ట దశకు ఈ గ్రంథాలయం ఉదాహరణంగా కనిపించింది. కొత్త పుస్తకాల ధరకు చెదలుతిన్న గ్రంథాలు గదులలో పెట్టడానికి వీలు కాని ఫర్నిచరు స్థానిక ప్రజల స్థాయికి అతీతమైన హిందీ, ఇంగ్లీషు గ్రంథాలు ఈ గ్రంథాలయానికి సరఫరా చేయబడినవి. తిరుగు ప్రయాణంలో కరీంనగరంవచ్చి స్థానిక పెద్దలను, మిత్రులను కలుసుకొనగలిగినాము. అచ్చట నలుగురు మిత్రులు సంఘ యావజ్జీవ సభ్యులుగ చేరారు. మరి కొంతమంది చేరగల అవకాశమున్నప్పటికీ కాలాతీతమైనందున ఆ జిల్లాను వదలి రావలసి వచ్చింది. ఆ జిల్లాలో సంఘ కార్యదర్శియైన శ్రీ బి. వెంకటరామారావుగారు సర్వే సర్వత్ర ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న కార్యకర్త కావడం మాకు చాలా సంతోషమయింది. జిల్లా పరిషత్తు అధ్యక్షులైన శ్రీ జె. చొక్కారావుగారు గ్రంథాలయోద్యమానికి పరిషత్ పక్షాన పూర్తిగా తోడ్పడగలమని చెప్పారు. మలకాపురం గ్రామంలో జిల్లా గ్రంథాలయ మహాసభను ఏర్పాటు చేయుటకు శ్రీ కె. వి. లక్ష్మారెడ్డిగారు అంగీకరించారు.

కరీంనగరంనుండి మెదకు జిల్లా సిద్దిపేట చేరితిమి. ఈ పర్యటనలో అతి స్వల్ప సమయము మాత్ర మే మెదకు జిల్లాకీయగలిగితిమి. ఒక్క పూటలో సిద్దిపేట వాస్తవ్యులు ఎంతో ఉత్సాహాన్ని కనబరచారు. మెదకు జిల్లా సంఘం ఎన్నికలు నాడే జరిగినవి. శ్రీ పి. వి. రాజేశ్వరరావు, ఎం. ఎల్. ఏ. గారధ్యక్షులుగను, శ్రీ హరిపురం వెంకట్రామయ్యగారు కార్యదర్శిగను ఎన్నికైనారు. మెదకు జిల్లా కేంద్ర గ్రంథాలయ భాండాగారి శ్రీ పి. జనార్దనరెడ్డి గారు ఉద్యమము పట్ల కనుబరచిన ఉత్సాహం శ్లాఘనీయము. సిద్దిపేటలో శిక్షణ తరగతులను, జిల్లా మహాసభను జరుపుటకు శ్రీ పి. వి. రాజేశ్వరరావుగారు ఉత్సుకతను వెల్లడించారు.

సిద్దిపేటనుండి నిజామాబాదు చేరినాము. నిజామాబాదు జిల్లా గ్రంథాలయ కార్యకర్తల సమావేశములో జిల్లాలోని గ్రంథాలయాల ప్రతినిధులందరినీ సమావేశపరచి జిల్లా సంఘ ఎన్నికలను జరిపింతుమని స్థానిక గ్రంథాలయ సేవకులు ఉత్సాహం వెల్లడించినందున అచ్చటి ఎన్నికలను జూన్ 15 వ తేదీకి వాయిదావేయడమైనది. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చౌటపల్లి హనుమంతరెడ్డిగారు తాము జిల్లాలో గ్రంథాలయోద్యమ వ్యాప్తికి పాయశక్తుల తోడ్పడగలమని వాగ్దానం చేసి యావజ్జీవ సభ్యులుగచేరి చందా మొత్తాన్ని వెనువెంటనే చెల్లించి మాకు మంచి ప్రోత్సాహాన్ని కలిగించారు. నిజామాబాదులోని బాపూజీ సార్వజనిక వాచనాలయాన్ని సందర్శించే భాగ్యం లభించింది. ఇంతటి చక్కని వసతిగల భవనం, సిబ్బందిగల గ్రంథాలయాన్ని తెలంగాణాలో నేనెక్కడా చూడలేదు. నగరమధ్యంలో నువిశాలమైన ప్రాంగణం లభించుట ఈ గ్రంథాలయం భాగ్య విశేషం. ఈ యాత్ర మొత్తంలో మిత్రులు కనబరచిన ఆదరణాభిమానాలు ఇచ్చిన ఆతిథ్యం ఎంతో మెచ్చుకోదగినవి. పేరు పేరున వీరందరినీ పేర్కొనడం వ్యాసవిస్తరణ భీతిచే వదులుకోవలసి వచ్చింది. యువకులైన కార్యకర్తలు ఉత్సాహంతో ముందుకువచ్చి కార్యరంగంలో దిగడానికి సంసిద్ధత చూపుతున్నారు. పూర్వం గ్రంథాలయ రంగంలో కృషిసల్పిన పెద్దలు తిరిగి ఈ రంగంలో శక్తివంచన లేకుండా పాటుబడడానికి సంసిద్ధతను వెల్లడిస్తున్నారు. రాజకీయ రంగంలో అన్ని హంగులుగల నూతన ప్రవేశకులతో అంతంత మాత్రం వారు పోటీపడలేమనే నిర్ణయానికి వస్తున్నారు. వారిలోగల ప్రజాసేవాభిలాష ఉత్సాహం అణగారిపోలేదు. ఈ సమయములో మన ఉద్యమం అట్టివారి స్పృహకు తట్టేలాగున మనం ప్రయత్నించగానే తిరిగి వారు నడుము బిగించగలుగుతున్నారు. అయితే ఉద్యమ సేవకులమైన మనమీద ఒక పెద్దభారం ఉన్నది. రంగంలో నిద్రాణమైయున్న ఈ శక్తులను జాగృతం చేయడానికి సామాన్యమైన మేలుకొలుపులు చాలవు. ఒక గట్టి ఊపును ఊపవలసియున్నది దేశమంతటా ఉత్సాహం వెదజల్లే కార్యక్రమాన్ని వెంటనే నిర్వర్తించవలసి యున్నది. అందుకని ప్రతిజిల్లాలో నవంబరు, డిసెంబరు జనవరి నెలల్లో జిల్లా మహాసభలు జరుపవలసినదిగ ప్రోత్సహిస్తూవచ్చాం. చాలాచోట్ల సభలకు స్థలనిర్ణయంకూడ జరిగినది. యావదాంధ్ర దేశములో ఈ కార్యక్రమం ఒక్కమారు జరిగితే దేశమంతటా ఉత్సాహం ఉవ్వెత్తున పెరుగగలదని నాకు గట్టి ఆశ ఉన్నది. మొత్తంమీద ఈ యాత్రను గ్రంథాలయోద్యమ జైత్రయాత్రగ పేర్కొంటే అతిశయోక్తి కాజాలదు,

శ్రీ కోదాటి నారాయణరావు,

(ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాధ్యక్షుడు)

ఆయుపు దైనందిన నిర్వహణకు చందాలపై ఆధారపడకుండా స్థిరమైన ఆదాయ మార్గాలను దీని నిర్వాహకు లేర్పరచారు. ఈ గ్రంథాలయంలో తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలకే గాక మహారాష్ట్ర, కన్నడ భాషలకు కూడ పుస్తకాలు, పాఠకులువిశేషముగా ఉన్నారు. ఈ గ్రంథాలయాభివృద్ధికి దీని కార్యదర్శి శ్రీ రుక్మారెడ్డిగారి కృషి ఆదర్శప్రాయమైనది. ఈ పట్టణములో మరికొన్ని గ్రంథాలయాలు వున్నట్లు తెలిసినది. కాని సమయము లేక వీనిని మేము దర్శించలేదు. నిజామాబాదు జిల్లాలో బోధన్, ఆర్మూర్, కామారెడ్డి పట్టణములను మాత్రమే దర్శించగలిగితిమి. కాకతాళీయముగ బోధన్‌లో చెరుకు ఉత్పత్తిదారుల సంఘ సమావేశమునకు హాజరయ్యే అవకాశం లభించింది. వారిలో చాలామంది ప్రజా సేవా రంగంలో ప్రాముఖ్యము గడించినవారు. వారికి గ్రంథాలయోద్యమ విషయంలో వెనువెంటనే మేము జరుపదలచుకున్న కార్యక్రమాన్ని వివరించి, వారి సహాయాన్ని అర్థించాము. ముగ్గురు,నలుగురు యావజ్జీవ సభ్యులుగ చేరారు. శ్రీ మాధవరావు దేశపాండే గారు తమతోపాటు మరి నలుగురు సభ్యుల్ని చేర్పింతుమని వాగ్దానం చేసి ప్రోత్సహించారు. ఉత్పత్తిదారులంతా ఒక కంఠ్యంతో డిసెంబరు-జనవరి నెలల్లో వస్తే ఉద్యమానికి చెప్పుకోతగ్గ సహాయము చేస్తామని చెప్పారు.

నిజామాబాదునుండి మే నెలాఖరికి హైద్రాబాదు చేరాను. నగరములో మేమనుకొన్న రీతిగా హైదరాబాదు జిల్లా, నగర సంఘాల నిర్మాణము సాధ్యపడలేదు. జిల్లాలలో కార్యకర్తలలో కన్పించిన ఉత్సాహము, భక్తిశ్రద్ధలు నగర కార్యకర్తలలో కనుపించలేదు. బాల సరస్వతీ ఆంధ్ర భాషానిలయమును అప్పగింతపెట్టుకొను విషయంలో కొంత వ్యవహారం ముందుకు సాగింది. మొత్తంమీద హైదరాబాదులో జరుగవలసిన వ్యవహారాలు ఇంకా పూర్తి కాలేదు. దీనితో మేమనుకొన్న కార్యక్రమం ముగిసింది. అయినా అనుకోకుండా మరికొద్ది కాలంపాటు యీ యాత్ర సాగింది. దాదాపు నెలరోజులయాత్ర ఎడతెగకుండా జరిగింది,

రాష్ట్ర గ్రంథాలయ సంఘ కార్యాలయం

బాలసరస్వతీ గ్రంథాలయంలో ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 2

హైదరాబాద్ గాలిగూడాదమన్‌లోని శ్రీ బాల సరస్వతీ ఆంధ్రభాషా నిలయములో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యనిర్వహణ సమితి సమావేశము జులై 26 వ తేదీన సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతను జరిగినది.

ఇండియన్ ఎడ్లట్టు ఎడ్యుకేషన్ ఎసోసియేషన్ జనరల్ కౌన్సిల్‌కు శ్రీ పాతూరి నాగభూషణమును సంఘ ప్రతినిధిగ యెన్నుకొన్నారు.

విద్యామంత్రికి రాయబారంద్వారా నివేదించవలసిన విషయములను క్రోడీకరించి విజ్ఞప్తిని సిద్ధపరచుటకు దిగువ సభ్యులతో ఉపసంఘమును నియమించడమైనది.

అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు మాదల వీరభద్రరావు, శ్రీధర్ వామన్ నాయక్, ఆర్. సూర్యనారాయణశాస్త్రి, కె. హెచ్. బెండిగిరి.

సంఘ చక్షువున ఆంధ్రప్రదేశ్ స్టేట్ లైబ్రరీ కమిటీకి శ్రీయుతులు కోదాటి నారాయణరావు, పాతూరి నాగభూషణం, మంత్రి శంకర్ రెడ్డి సభ్యులుగ ఎన్నుకోబడ్డారు.

హైద్రాబాదులోని శ్రీ బాల సరస్వతీ ఆంధ్ర భాషా నిలయము నప్పగించుకొనుటకు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కేంద్ర కార్యాలయమును ఆ నిలయ భవనములో నెలకొల్పుటకు నేడు చర్యలు తీసుకోబడినవి.

దామరగిద్దలో 11 వ తరగతి ప్రారంభము

దామరగిద్ద, ఆగస్టు 2

శ్రీ కె. రామచంద్రారెడ్డి (జిల్లా పరిషత్తుఅధ్యక్షులుమహాబూబ్ నగర్)ని బ్రహ్మాండమైన ఊరేగింపుతో పాఠశాలకు జులై 24 న తీసుకోపోగా వారు స్థానికంగా 11 వ తరగతికి ప్రారంభోత్సవము జరిపారు. పాఠము శ్రీ యం. పాపరెడ్డి (బ. ఉ) యిచ్చారు. తదుపరి బహిరంగ సభ జరిగెను. శ్రీ చందప్ప పాఠశాల నివేదికను వినిపించారు. శ్రీ నారాయణరావు (ఉప సర్ పంచ్), శ్రీ కె. సాయిరెడ్డి, శ్రీ రాంచంద్రారావు కల్యాణి (జి. కా. ఉపాధ్యక్షులు) శ్రీ నర్సిరెడ్డి (ధనవాడ సమితి అధ్యక్షుడు) శ్రీ నారాయణాచారి (జిల్లా పరిషత్తు సభ్యుడు), శ్రీ బిజన్ గోపాల్ విద్య ప్రాముఖ్యమునుగూర్చి ఉపన్యాసము లిచ్చారు. అధ్యక్షులవారు బాలురకు నీతులు చెప్పుచు ప్రభుత్వపు కృషి వివరించిరి. శ్రీ సాయిరెడ్డి ధన్యవాదాలర్పించిరి. (ఒ. వి)

భిన్నత్వంలో వ్యక్తిత్వ దర్శనం

సన్మానసభలో శ్రీ పాల వేంకట సుబ్బయ్య ప్రసంగం

కాకినాడ, ఆగస్టు 2

కాకినాడ కవితకు స్థానమంటింది. సాహిత్య ప్రపంచంలో పేరు పొందిన దిగ్గంతులు పుట్టిన నేల యిది. సాహిత్యం, రాజకీయాలకు ఆలవాలమైన భూమి యిది. ఇచ్చటి యీ నాటి సభ అత్యున్నతమయిందిగా తలుస్తున్నాను. ఈ సభ జరగడం ముదావహం, శుభావహం అని స్థానిక మెక్లారిన్ హైస్కూలు భవనములో శ్రీ పాల వేంకటసుబ్బయ్య కావ్య పఠన సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఉద్ఘాటించారు.

శ్రీ జ్ఞానానంద కవి శ్రీ పాల వేంకటసుబ్బయ్యను ఎఱుక పరిచారు. శ్రీ పెద్దింటి రామస్వామి సభను ప్రారంభించారు.

శ్రీ పాల వేంకట సుబ్బయ్య ప్రతి కావ్యం బహుళజన పండిత కవి సమ్మతంగా నుంటుందనీ ధర్మప్రవృత్తికి విరోధంగాని ఆర్షధర్మ సంప్రదాయానికి విభిన్నంగాగాని వీరి రచనలుండవనీ లలిత బంధురములయిన పదాలు తొణికిసలాడించే మధురకవి శ్రీ వేంకటసుబ్బయ్య అనీ ఆయనచెప్పారు.

శ్రీ పాల వేంకటసుబ్బయ్య ఇలా అన్నారు:

"భిన్నత్వంలో వ్యక్తిత్వం కనిపిస్తోంది. కవి తాను పొందిన యనుభూతిని భాషారూపంలోనికి మార్చగల్గును. తాను తాదాత్మ్యంచెంది తన యనుభవాన్ని ఇతరులకు అందించడమే చరమార్థంగా తలుస్తాడు. శరీరానికి రక్తమాంసాలవలె కవికావ్యమునకు ఆత్మ అవదగు రమ్యత యుండాలి. మనదేశ సంప్రదాయంవేరు. పాశ్చాత్య సంప్రదాయం వేరు." ఆయన తాను రచించిన "పరమదర్శిని", "అనిల సందేశం", "విజయ వివేకానందం" మున్నగు కావ్యాలలోని ఘట్టాల్ని పఠించారు.

సభకధ్యక్షత వహించిన శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఇలా అన్నారు:

"నేటి సాహిత్యం అనేక రీతులుగా ఉంది. గ్రాంథికంలో వ్రాస్తున్న గ్రంథాలపై ప్రజలకు మోజు తగ్గింది. నవలలు, డిటెక్టివ్ నవలలు చదవడము బాగా ప్రచారమయింది; పెరిగింది. ఈ సాహిత్యంకూడ సాహిత్యంలో ఒక విభాగమనే తలుస్తాను. దాన్ని చదివినవారు కూడ భాషాసేవ చేస్తున్నట్లేనని భావించాల్సిఉంటుంది. కవులకు తాము రచించిన గ్రంథాలకు తగిన సదుపాయం కలుగలేదని, వారి గ్రంథాలు అమ్ముడుపోవని, అచ్చు వేయించాలంటే మరీ బాధనే భావం ఉంది. లైబ్రరీలలో ప్రతి యేడాది 15 మంది కవులు రచించిన గ్రంథాలను ఒక్కొక్క గ్రంథాన్ని వెయ్యేసి కాపీలు అమ్ముడుపోయేటట్లు ప్రభుత్వము పూనుకొంటే అది కవులకు కొంత యుపశమనం జరిగినట్లుంటుంది. నేటి ఆంధ్ర ప్రభుత్వము సాహిత్యమునకు కావలసినదీ, చేయగల్గినదీ సాయమంతా చేసింది; చేస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వాన్ని అభినందించవలసిందే. విజయవాడ, సికింద్రాబాదులలో పుస్తకాలు అమ్ముడుపోతున్నట్లు తతిమ్మాచోట్ల అమ్ముడుపోవు. అనుశ్రుతంగా కావ్య రచన మనకు వస్తుంది. ఇప్పుడుకూడ కవులు ఎంతోమందియున్నారు. ఆంధ్ర నాటకాలుకూడ మంచి పేరు పొందుతున్నవి. ఢిల్లీలో జరిగిన నాటకాల పోటీలలో ఆంధ్రులదే పైచేయి. ప్రజలంతా సాహిత్య సేవ చేస్తున్న కవులనాదరించాలి."

శ్రీ పాల వేంకట సుబ్బయ్య గౌరవార్థం శ్రీ జ్ఞానానంద కవి ట్రావెలర్సు బంగళాలో తేనీటి విందొసంగినారు. (ఒ. వి.)

కల్లెడ బ్లాకు టీచర్ల యూనియన్

కల్లెడ, ఆగస్టు 2

కల్లెడ బ్లాకు టీచర్సు యూనియన్ 1960-61 సంవత్సరము కొరకై ఎన్నికలు 17వ తేదీన జరిగినవి. మొత్తము (8) పోలింగ్ బూత్‌లు వుండెను. రమారమి (80) శాతము ఉపాధ్యాయులు ఎన్నికలలో తమ ఓటులు ఇచ్చిరి.

ఈ క్రింది కార్యకర్తలు ఎన్నికైరి: శ్రీ ఎం. ఆంజయ్య ప్ర. ఉ.ఉన్నత పాఠశాల, ధర్మపురి అధ్యక్షులు. శ్రీ ఎస్. మనోహరాచారి స. ఉ. కేంద్ర ప్రాథమిక పాఠశాల,బుగ్గారం, ఉపాధ్యక్షులు. శ్రీ ఎం. రామచంద్రరావు స. ఉ. కేంద్ర ప్రాథమిక పాఠశాల, ధర్మపురి- కార్యదర్శి, శ్రీ పి. నరేంద్రరెడ్డి స. ఉ. ఉన్నత పాఠశాల, ధర్మపురి, సంయుక్త కార్యదర్శి. శ్రీ ఎం. మల్లారెడ్డి ప్ర. ఉ.ప్రాథమిక పాఠశాల, తిమ్మాపురము-కోశాధిపతి.

మరుసాడు సాయింత్రము కార్యకర్తలు ప్రమాణ స్వీకారము చేసిరి. తదుపరి (10) టీచర్లు ఎగ్జిక్యూటివ్ కమిటీకి నామినేట్ చేయబడిరి.

అధ్యక్ష, కార్యదర్శులు యూనియన్ సమాచారాలపై తమ అభిప్రాయములు తెలిపిరి. తదుపరి "నిర్బంధ ప్రాథమిక విద్య", "వయోజన విద్య", "ప్రాతిపదిక విద్య" కొరకై కృషి చేసెదమని మరియు ప్రభుత్వమునకు అండగా నిలిచెదమనిరి. కార్యదర్శి కృతజ్ఞతాభివందనములతో సమావేశము ముగిసెను.

శ్రీ జి. లచ్చన్న రాయలసీమ పర్యటన

వెనుకబడిన కులాల సంఘటనకై

(మా.వి.) కర్నూలు, ఆగస్టు 2

"దేశంలోని వెనుకబడిన కులాల వారంతాకలసి ఐక్యతతో తమ సంఘాలద్వారా తమ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకోవాలని" కర్నూలు పట్టణ వెనుకబడిన హరిజన, గిరిజన, క్రైస్తవ సంఘ సమావేశాన్ని ఇటీవల ప్రారంభిస్తూ మాజీమంత్రి ఆంధ్ర రాష్ట్ర బహుజనసంఘ అధ్యక్షులు శ్రీ గౌతులచ్చన్న(ఎం. ఎల్.ఏ) తెల్పారు.

శ్రీ లచ్చన్న రాయలసీమ పర్యటనలో ఆదోని, పత్తికొండ, డోన్, నంద్యాల, నందికొట్కూరు వెళ్లి కర్నూలుకు వచ్చారు.

తరువాత శ్రీ లచ్చన్న మాట్లాడుతూ గ్రామ, తాలూకా, జిల్లా స్థాయిలలో బహుజన సంఘాలను ఏర్పరచి వెనుకబడిన కులాలవారికి సమాన ఆర్థిక పరిస్థితులను ఉద్యోగ, విద్యాసౌకర్యాలను కలుగజేసేందులకు ప్రయత్నించాలన్నారు.

తదుపరి ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించారు.

1. రాయలసీమ శెట్టిబలిజె కులం వారిని వెనుకబడిన జాతులలోచేర్చాలి.
2. బోయకులం (వాల్మీకి) వారిని షెడ్యూలు కొండజాతిలో కలపాలి.
3. కేంద్ర ప్రభుత్వంచే జారీచేయబడిన ఉత్తరువును నిరసిస్తూ ఇదివరకు వెనుకబడిన వర్గాలకు జరుగుతున్న వుద్యోగ, విద్యాసౌకర్యములను కలుగచేయాలి. ఆర్థికస్థితినిబట్టి నిర్ణయించరాదు.
4. కేంద్ర ఉత్తరువును మనరాష్ట్రములో మన ముఖ్యమంత్రి శ్రీడి. సంజీవయ్య అమలు జరుపకుండ ఇదివరలో వెనుకబడిన కులాలవారికి జరుగుతున్న సౌకర్యాలను కలుగజేస్తున్నందులకు అభినందించారు.
5. శ్రీ కాకాకాలేల్కార్ సాహెబ్ నివేదికను కేంద్ర ప్రభుత్వము అమలు పరుచాలని కోరడమైనది.

స్థానిక ప్రభుత్వ అతిథిగృహములో తాలూకా గీత పనివారు శ్రీ జి. లచ్చన్న అధ్యక్షతన సమావేశమై తమ అవసరాలను గురించి ఆర్థిక అభివృద్ధిని గురించి చర్చించారు.

శ్రీ లచ్చన్న మా ప్రతినిధితో మాట్లాడుతూ తాను కేవలం వెనుకబడిన జాతి సంక్షేమానికే ఈ పర్యటన చేస్తున్నానని ఆయన స్వతంత్ర పార్టీ ప్రచారానికి రాలేదని కూడా తెల్పారు.

జోగిపేటలో అంబర్ చరఖా ప్రారంభోత్సవము

(ఒ. వి.) జోగిపేట, ఆగస్టు 2

జోగిపేటలో అంబర్ చరఖా ప్రారంభోత్సవము మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, జోగిపేట పంచాయతీ సమితి అధ్యక్షులగు శ్రీ యస్. లక్ష్మారెడ్డిచే గావింపబడినది. శ్రీ కె. అడివప్ప, శ్రీ యం. నారాయణుల 6 మాసముల కృషి ఫలితముగా అంబర్ చరఖా భ్రాంచిని ఖాది సమితివారు స్థాపించిరి.

శ్రీ యస్. లక్ష్మారెడ్డి అధ్యక్షతలో యీ కార్యక్రమము జరుపబడినది. శ్రీ పట్లూరి నారాయణ మొదలగు పుర ప్రముఖులు ఉపన్యసించిరి. శ్రీ లక్ష్మారెడ్డి అంబర్ చరఖా ప్రాముఖ్యమును తెలుపుతూ భారత దేశము స్వాతంత్ర్యము పొందినుమారు 13 సంవత్సరాలైనదనీ, కాని మనము, మన దేశము ఆర్థికముగా బాగుపడినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్య ఫలితమనీ, ప్రజలంతా ఆర్థికముగా బాగుపడుటకు కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు స్థాపించబడాలి. ప్రజలంతా పాటుపడి పని చేసి, అభివృద్ధిగాంచి, కూడు, గుడ్డను సమృద్ధిగా కలిగివున్నప్పుడే గాంధి కోరినట్లు రామరాజ్యమేర్పడుతుందనీ అన్నారు.

శ్రీ యం. నారాయణ కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసినది.

రెండో ప్రణాళికలో 1400 గ్రామాలకు విద్యుచ్ఛక్తి

పంచాయతీ భవనమునకు శంకుస్థాపనచేస్తూ శ్రీ రంగారెడ్డి వివరణ

(మా. వి)

ఒంగోలు, ఆగస్టు 2

"ప్రథమ పంచవర్ష ప్రణాళికలో 200 గ్రామములకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 1400 గ్రామములకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడినదని మూడవ ప్రణాళికలో ప్రతి గ్రామమునకు సాధ్యమైనంతవరకు యిచ్చెదమని" ప్రణాళికా శాఖామాత్యులు శ్రీ పిడతల రంగారెడ్డి ఒంగోలు తాలూకా పంగులూరు గ్రామములో పంచాయతీ భవనమునకు గత మాసాంతంలో శంకుస్థాపనచేస్తూ వెల్లడించిరి.

ఈ సందర్భములోనే గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు యీ గ్రామమ

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
సర్వంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 2
(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

నానకరాంలు	69-0-0 73-0-0
గర్కలు	60-0-0 62-0-0
పాలక్కులు	64-0-0 68-0-0
24 నంబర్లు	74-0-0 76-8-0
బంగారుతీగెలు	72-0-0 75-0-0
గుజ్జలు	68-0-0 71-0-0
గొట్టెలియ్యం	58-0-0 60-14-0
కుసుమలియ్యం	66-8-0 68-0-0
దొడ్డు లియ్యం	62-0-0 65-0-0
సెంబర్లు కొ.	64-0-0 67-8-0
సాంబర్లు పా.	
కొత్త సాంబర్లు	
మాకలు	
వరంగల్ పాం. పా.	
బన్సిగోధుమలు	73-0-0 78-0-0
కుస్మలు	64-0-0 67-8-0
కందులుపెద్దవి కొ.	52-0-0 55 8-0
కందులుచిన్నవి కొ.	45-0-0 49-8-0
మినుములు	53-0-0 56-8-0
పెసగలు	48-12-0 49-8-0
శెల్లం	55-0-0 64-0-0
పెసళ్ళు కొ.	47-0-0 53-0-0
తెల్లశొన్నలు	49-8-0 52-0-0
పచ్చ శొన్నలు	46-12-0 47-0-0
మిరపకాయలు	280-0-0 270-0-0
పసుపు	125-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొ.	12-0-0 15-0-0
చింతపండు కొ.	85-0-0 110-0-0
నల్లవులువలు	39-8-0 40-0-0
తెల్లమువ్వులు	130-0-0 145-0-0
సద్దలు	45-0-0 47-0-0
పెద్ద కందిపప్పు	6-0-0 80-0-0
చిన్న కందిపప్పు	65-0-0 69 8-0
పెసగపప్పు	59-0-0 61-0-0
పెసరపప్పు	72-0-0 75-0-0
మినుప పప్పు	75-0-0 78-0-0
ఆముదాలు	72-0-0 76-8-0
లంకపిండి	51-0-0 52-8-0
ఇలాతిశాయ చి.	70-0-0 75-0-0
యెర్రనువ్వులు	117-0-0 12[illegible]-0-0
యెర్రతొబ్బర్లు	52-0-0 53-8-0

(12 శేర్ల మణుగు)

అల్లం	10-0-0 11-0-0
యెల్లిగడ్డ	4-0-0 6-8-0
పల్కుమానె	21-8-0 21-12-0
ఆలుగడ్డ	4-2-0 4-6-0

(16 శేర్ల మణుగు)

ధనియాలు	18-8-0 21-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకుబు పంప వచ్చును; తెప్పించుకో వచ్చును.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం, ఆగస్టు 4

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే) 7-00 తె-వా, 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూన్స్ 8-35 హిం దూ స్థా నీ సంగీత పరిచయము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, తెలుసుకొందాం: హిందూస్థాన్ విమాన నిర్మాణ కేంద్రము, విజ్ఞాన తరంగిణి, సినీగీతి 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే) 1-50 తె-వా, 2-00 వై. సత్యనారాయణ్: సితార్ 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడనుండి రిలే) 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 కె. ఎమ్. బేగ్: ఘజల్ 7-30 హాడావిడి రాయుళ్ళు: వివాహాల్లో శుభకార్యాల్లో ప్రసంగము. ఎన్. ఇందిరాదేవి 7-40 విరామ సంగీతం 7-45 మద్రాస్ వలె 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-40విరామసంగీతం 8-45 వై. సత్యనారాయణ్: సితార్ 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ ప్రబంధకార్యక్రమం, మాధవ కరుణావిలాసం (మద్రాస్‌నుండి రిలే) 10-00 సుగమ్‌సంగీత్ 10-15 వై. సత్యనారాయణ్: సితార్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 ఎమ్ ఎస్. సుబ్రహ్మణ్యం 1-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వై. సత్యనారాయణ్: సితార్ 2-20 ఎమ్ ఎస్. సుబ్రహ్మణ్యం 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, రామదాసుడవు, అధ్యాత్మ రామాయణ కీర్తన, సహకార సుమాలు: వివిధ రంగాల సహాయము, ప్రసంగము, జి. ఎస్. దత్, పురాణ కాలక్షేపము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం విశేషా లేమిటి? చేయంగల విన్నపాలు 7-30 హైద్రాబాద్ ఎ వలె, 8-00 అం వా, 8-15 లలిత్ సంగీత్: ఎం. వెంకటగోపాలన్ 8-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 దేశభక్తి గేయము 6-40 భక్తిరంజని; ముత్తేవి సు దరరామదాసు కీర్తనలు 7-00 తె-వా, 7-15 దోమాడ చిట్టి అబ్బాయి: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్‌నుండి రిలే) 1-00 దోమాడ చిట్టిఅబ్బాయి: నాదస్వరం 1-30 రేడియో కళాశాల "దూఫీ బాయ్స్‌వాల్" రూపకము రేడియో అనుసరణ: ఎమ్. సూర్యకాంత 1-50 తె-వా, 2-00 వార్తాసార సమాప్తి.

3-30 వయొలిన్: నిలయ విద్వాంసుడు 3-45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమము. రామదాసుడవు, అధ్యాత్మ రామాయణ కీర్తన సహకార సంఘాలు: వివిధ రంగాల సహాయము, ప్రసంగము, జి. ఎస్. దత్ 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైద్రాబాద్ ఎ వలె 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8-30 రేడియోవార్తావాహిని 8-40 లలిత సంగీతం, 9-00 అం-వా, 9-15 ఫిల్మ్‌సంగీతం 9-30 జాతీయ ప్రబంధ కార్యక్రమము "మాధవ కరుణావిలాసం" 10-00 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్ర ప్రదేశ్ ప్రయివేటు క్లర్కుల సంక్షేమ ఫెడరేషన్ కార్యాలయము ఫతేమైదాన్ క్లాక్‌టవర్ వద్ద నెలకొల్పబడింది.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, ఆగస్టు 2

బంగారం	132-4-0
అశోక్ చీఫ్	132-8-0
సవరన్	88-0-0
వెండి 100 తు॥	221-8-0
చిల్లర తు॥ 1 కి	2-4-0

తేలిక వాయిదాలు

అదనపు ధర లేకుండా..

● ఈ అవకాశము కొద్ది కాలము వరకే.

● అన్ని ఉషా సీలింగ్ ఫ్యాన్లకు జంట బాల్ బేరింగులుండి దీర్ఘ జీవితమును నిశ్చితపరచునని జ్ఞాపకముంచుకోండి.

● షరతులకు సమీపములోనున్న ఉషా డీలరును కలవండి.



ఉషా

ఇప్పుడే కొనండి నేడమ్మబడు అత్యధిక జనాదరణీయమైన పంకా

జే ఇండస్ట్రీస్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా

JI-47 TEL

ఏజంట్లు:- (1) మెసర్స్: ఏజంట్స్ & డిస్ట్రిబ్యూటర్స్ ప్రయివేట్ లిమిటెడ్ 106, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్.
(2) మెసర్స్: నథూలాల్ జి, 67/ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

కొత్త నాయకత్వ సృష్టికి కృషి

స్వతంత్రపార్టీ దుర్కృధంపై పార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా వివరణ

(మా స్టాఫ్ విలేఖరి)

హైద్రాబాద్, ఆగస్టు 2

అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా యిటీవల హైద్రాబాదు నుండి బొంబాయి వెడుతూ విమానంలో మా విలేఖరితో ముచ్చటిస్తూ తామిక కాంగ్రెసునుండి రాజకీయ నాయకులు తమ పార్టీలో చేరాలని ఆశించడంలేదనీ, కొత్తనాయకుల్ని సృష్టించగలమనీ అన్నారు

తన స్వంతజిల్లా గుంటూరులోకాంగ్రెసుకు ఎక్కువ వలుకుబడిఉందని కాంగ్రెసు నాయకులుచేసిన ప్రసంగాల్ని ప్రస్తావించి కాంగ్రెసు జరిపిన రాజకీయసభలకు ఎక్కువ జనంవచ్చి ఉండవచ్చుననీ, అయితే తాను యీమధ్య గుంటూరు జిల్లాలో పర్యటించినప్పుడు తన సభలకూ వేలాది ప్రజానీకం హాజరైనదనీ అన్నారు.

తాను సృష్టించిన చెన్నారెడ్డి, టంబులరెడ్డి ప్రభృతులు తిరిగి కాంగ్రెసులోనికి వెళ్ళిపోవడం తనకు చాల బాధకలిగించినా యీక నూతన నాయకత్వ సృష్టికి పూనుకొన్నందున విచారించడం లేదన్నారు.

తెలంగాణాలో స్వతంత్ర పార్టీలో చెప్పుకోదగ్గవారెవరూలేరు కదా అని ప్రశ్నించగా యిటీవలగా ప్రముఖ న్యాయవాదులు, ఉత్సాహవంతులైన యితర యువకులు పార్టీలో చేరుతున్నారనీ, వారిని నాయకులుగా తయారుచేస్తామని శ్రీరంగా అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసులో ప్రస్తుతం చెలరేగుతున్న వర్గవైషమ్యాలు తమ పార్టీకి ప్రయోజనకరమన్నారు.

కాపీరైటు బోర్డుకు కొత్త సభ్యుడు

శ్రీ ఎ.కె. ఘోష్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ.కె. ఘోష్‌ను కాపీరైట్ బోర్డులో సభ్యునిగా భారత ప్రభుత్వం నియమించింది. 1960 జూలై 29 నుంచి యీ నియామకం అమలులోకివస్తుంది. డాక్టర్ ఎ.ఎస్.డి. రోజారియో రాజీనామా కారణంగా యీ ఖాళీ ఏర్పడింది.

1961 సెప్టెంబరు 15 వరకూ, శ్రీ ఘోష్ యీ బోర్డులో సభ్యులుగా వుంటారు.

1957 వ సంవత్సరపు కాపీరైటు చట్టంక్రింద ముగ్గురు సభ్యులతో కాపీరైటు బోర్డును 1958 సెప్టెంబరులో ఏర్పాటు చేశారు. అందులో తక్కిన యిద్దరు సభ్యులూ వీరు:- శ్రీపి. సత్యనారాయణరావు, న్యాయవిచారణ సంఘం సభ్యులు (ఆయనే యీ బోర్డుకు అధ్యక్షులు), శ్రీ బి.యన్. లోకూర్, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ కార్యదర్శి.

మీడియం వేవు ప్రసారక యంత్రాలు

దేశంలోని వివిధ ప్రాంతాలలో మీడియం వేవు ప్రసారకయంత్రాలను తృతీయ ప్రణాళికా కాలంలో నెలకొల్పాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదనీ ఆవిషయం అంతిమ నిర్ణయం తీసుకునేటప్పుడు చండీగర్ ఉచితానుచితాల విషయం కూడా పరిశీలించబడుతుందని కేంద్ర సమాచార రేడియో మంత్రి డాక్టరు బి.వి. కేస్కర్ నిన్న లోకసభలో శ్రీ దాల్జిత్‌సింగ్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

బోధనా పరికరాల దిగుమతి

గ్రంథాల దిగుమతికి వర్తమాన సంవత్సరంలో మంజూరైన లైసెన్సులు వాటివిలువలో నూటికి 8వంతులకు బోధనా పరికరాలను దిగుమతి చేసుకోవచ్చునని, నిన్న ఇక్కడ జారీ చేసిన దిగుమతి వాణిజ్య కంట్రోలు ప్రకటనలో వెల్లడించబడింది. మానసిక, పాండిత్య, విషయక పరీక్షలకు పనికి వచ్చే పరికరాలు, ఫ్లాష్ కార్డులు వ్రాత పరికరాలు, బోధనా సంబంధమైన ఛార్టులు పైవాటిలో వున్నాయి.

గ్రంథాల దిగుమతికి మంజూరు చేసిన అనుబంధ లైసెన్సులు పైపేర్కొన్న బోధనా పరికరాల దిగుమతికి చెల్లవు.

శ్రీ వి ఎల్. మహతా అధ్యక్షతలోగల అఖిలభారత ఖాదీ, గ్రామ పరిశ్రమలబోర్డు సమావేశాలు నిన్న, నేడుగాంధీభవనములోజరుగుతున్నవి.

బల్గేరియన్ పెరుగు ప్రత్యేకతలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

బల్గేరియన్ పెరుగు ఉత్తమమైన పోషక పదార్థాలను కలిగి ఉంటుందనీ అందువల్లనే యిది బల్గేరియన్ ప్రజలకు ముఖ్యమైన ఆహార పదార్థంగా ఉంటున్నదనీ 20వ శతాబ్దారంభంలో ప్రఖ్యాత రష్యన్ జీవ శాస్త్రజ్ఞుడు ఐ.ఐ. మెచ్నికోవ్ కనిపెట్టాడట. బల్గేరియాలో శతవృద్ధులు యెక్కువగా ఉండటానికి కారణం ఈ పెరుగేనట.

ఈపెరుగులో "బల్గేరియన్ బేసిలస్" అనే సూక్ష్మజీవులు ఉంటాయి. ఈ సూక్ష్మజీవి బల్గేరియన్ వాతావరణంలోనే జీవించి ఉండగలదు. చివరికి బల్గేరియాను పొరుగున ఉన్న దేశాలలో నయినా యిది బ్రతికిఉండలేదు.

బల్గేరియన్ పెరుగులో దాదాపు 90 వివిధ పదార్థాలుఉన్నాయి. వాటి నన్నిటినీ మానవశరీరం జీర్ణించుకొనగలదు. దీనిలో ఉన్నన్ని పోషక పదార్థాలు మరే ఆహారవస్తువులోనూ లేవు అనేక రోగాలు రాకుండా చేయటానికివి తోడ్పడుతున్నవట.

కాంగ్రెస్ ప్రభుత్వ కృషికి రాజాజీ హర్షం

బొంబాయి, ఆగస్టు 2

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న యిక్కడ తిలక్ వర్ధంతి సభలో ప్రసంగిస్తూ మహారాష్ట్రలోని అన్ని వర్గాల ప్రజలకూ సంపూర్ణ అవకాశాలు కల్పించిన మహారాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. తమ పార్టీ ఏది అయినా ప్రభుత్వ సక్రమవైఖరికి సంతోషిస్తున్నానన్నారు.

గుడిసెలలో నివసించే బీదలకు ప్రత్యామ్నాయంగా యిండ్లు చూసే వరకూ గుడిసెల్ని నిర్మూలించరాదని ఆయన బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆచార్య ఎన్. జి. రంగా కూడ ప్రసంగించారు.

.....

కటంగాకు సమితి సైన్యాన్ని పంపాలి

సమితికి కాంగో ప్రధాని లుముంబా విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 2

కాంగో ప్రధాని లుముంబా వెంటనే కటంగా రాష్ట్రానికి ఐక్యరాజ్య సమితి సైన్యాన్ని పంపాలని సమితిని కోరారు.

తాను సెక్రటరీ జనరల్ సహాయకుడు డా॥ ఆండ్రూ కార్డియర్‌కు ఈ విధంగా విజ్ఞప్తి చేశానని, భద్రతా మండలి యింతకుమించి ఎట్టిచర్యా తీసుకోవాలని తాను కోరలేదనీ లుముంబా విలేఖరులకు చెప్పారు.

హామ్మర్షెల్డు వివరణ

సమితి సెక్రటరీ జనరల్ హామ్మర్షెల్డు భద్రతా మండలిలో మాట్లాడుతూ కాంగోకు సమితి సైనికులు 11,000 వరకూ వెళ్ళారన్నారు. మరో 564 గురు ఈ వారంలో వెడుతున్నారన్నారు.

న్యాసాలెండ్ రాజ్యాంగ సంస్కరణల సమావేశం

లండన్‌లో ప్రారంభం

లండన్, ఆగస్టు 2

న్యాసాలెండ్ రాజ్యాంగ సంస్కరణల వ్యవహారం పరిశీలించే సమావేశం లండన్‌లో జూలై 25 వ తేదీన ప్రారంభమైనది. సమావేశాన్ని బ్రిటన్ వలసల మంత్రి శ్రీ ఇయాన్ మాక్లియాడ్ ప్రారంభించారు. న్యాసాలెండ్ గవర్నర్ సర్ రాబర్టు ఆర్మిటేజ్, లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని ఇద్దరు ఆఫ్రికన్ సభ్యులూ, అయిదుగురు ఆఫ్రికన్ నాయకులూ, మాలవి కాంగ్రెస్ పార్టీ సభ్యులు నలుగురూ, యునైటెడ్ ఫెడరల్ పార్టీ సభ్యులు నలుగురూ, కాంగ్రెస్ లిబరేషన్ పార్టీ సభ్యులొకరూ, ఆసియా జాతుల ప్రతినిధులిద్దరూ, మిశ్రమజాతుల ప్రతినిధి ఒకరూ సమావేశంలో పాల్గొంటున్నారు.

దురాక్రమణలకు దిగే దేశాలు

విషాన్ని తింటున్నవనీ, అవి స్వయందు కృతాపరాధాన్ని ఎదుర్కొంటాయనీ చౌ ఎన్ లై

పెకింగ్, ఆగస్టు 2

చైనాప్రధాని చౌ ఎన్ లై గతరాత్రి బర్మా సరిహద్దు కమీషన్ గౌరవార్థము యిక్కడ జరిగిన విందు సందర్భముగా ప్రసంగిస్తూ దురాక్రమణ, యుద్ధ బెదిరింపులకు పూనుకొనే దేశాలు విషాన్ని తీసుకొంటున్నవనీ, అవి స్వయంకృతాపరాధానికి గురవుతాయనీ చైనాప్రధాని చౌ ఎన్ లై అన్నారు

బర్మా ప్రతినిధివర్గము నాయకుడు బ్రిగేడియర్ జనరల్ ఆంగ్ జై అంతకుముందు మాట్లాడుతూ ప్రపంచములో రెండు రకాల దేశాలున్నవనీ, అందొక రకము శాంతియుత సహజీవనాన్ని కోరుతుండగా రెండోవర్గము దురాక్రమణ, సామ్రాజ్య విస్తరణ, యుద్ధ బెదిరింపులకు దిగుతున్నదనీ అన్నారు.

ఆతరువాత చౌ ఎన్ లై ప్రసంగిస్తూ ఆంగ్ జై అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నానన్నారు. దురాక్రమణలకు యుద్ధానికీ దిగినదేశాలు చివరకు పరాజయము చెందుతాయని చారిత్రక అంశాలు నిరూపించినవన్నారు.

చైనా-బర్మాల స్నేహసంబంధాలు పెంపొందుకున్నవన్నారు.

18 వ సంయుక్త వారము
గురు దత్స్
చౌధ్వీకా చాంద్
ప్రభాత్ హైద్రాబాద్.
3 ఆటలు:
3-15, 6-30 మరియు 9-30 గం॥
అలంకార్ సికింద్రాబాద్.
2 ఆటలు: 6-30, 9-30 గం॥
హెచ్చు తరగతులకు
అడ్వాన్సు బుకింగ్.
జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.
(Trupix)

4 వ సంయుక్త వారము
ప్రేక్షకులచే అన్ని థియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి.
పద్మినీ పిక్చర్స్
పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం
(తెలుగు)

రాజేశ్వర్ రహత్
సికింద్రాబాద్. హైద్రాబాద్.
ఆటలు: 6-15 మరియు 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్
మరియు లక్ష్మి - వరంగల్.
కర్నాటక విడుదల

11 వ వారము
కమాల్ అమ్రోహీవారి
దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి
రాయల్
హైద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupix)

నగరవార్తలు

ఫొటో గ్రాఫర్స్ సంఘం

హైద్రాబాద్ ఫొటో గ్రాఫర్లు, డీలర్ల వార్షిక సర్వసభ్య సమావేశం ప్రతాపగిర్జీకోటీలో జరిగినప్పుడు ఫొటోగ్రాఫ్‌లను అమ్మకంపన్నునుండి మినహాయించుమని కోరడానికి ప్రభుత్వమువద్ద ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని నిర్ణయించబడింది.

సంఘ పూర్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేంచంద్ హైద్రాబాద్ నగరంలోనే వివిధచోట్ల వివిధ విధాలుగా పన్నువసూలు చేయబడుతుందన్నారు.

శ్రీ రాజేందర్ ముల్కి అధ్యక్షుడుగా, శ్రీ ప్రేంచంద్ ఉపాధ్యక్షుడుగా, గులాబ్‌చంద్ ప్రధాన కార్యదర్శిగా, ఉస్మాన్ కార్యదర్శిగా, దేవనాథ్ కోశాధిపతిగా కొత్త కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది.

మల్లయ్య సేవలకు జోహార్లు

ఫీవర్ ఆసుపత్రి ఆర్. ఎం. ఓ. డా॥ టి. ఏ. మల్లయ్య అకాల మృతికి ఐ ఎం.ఏ హాలులో మొన్న ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి అధ్యక్షతలో జరిగిన సభలో సంతాపం ప్రకటించబడింది. తాను గత 21 ఏండ్లుగా డా॥ మల్లయ్య తనకు తెలుసుననీ, సాంఘిక విద్యా, వైద్య రంగాలలో ఆయన సేవలు ప్రశంసాపాత్రమైనవనీ శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు అన్నారు. హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ ఎం. నర్సింగరావు, డా॥ పర్గోంకర్, పండిట్ నరేంద్రజీ ప్రభృతులు జోహార్లు అర్పించారు.

ముషీరాబాదు కార్మిక సంక్షేమ కేంద్రము యాజమాన్యములో కార్మిక కాలనీస్త్రీల మధ్య ముగ్గుల పోటీ జరిగింది. ఉపాధ్యాయి అనేబాలిక ద్వితీయ బహుమతిని పొందినది.

4 వ సంయుక్త వారము
సుఖీభవ వారి:
భక్త శబరి
(తెలుగు)

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి.
నిర్మాత: బి. ఆర్. నాయుడు.
కమల్ ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు రామా-వరంగల్.
సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

మేజర్ జనరల్ యదునాథ్ సింగ్ మృతి

శ్రీనగర్, ఆగస్టు 2

రాష్ట్రపతి మాజీమిలటరీసెక్రటరీ, కాశ్మీరురాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ అధ్యక్షుడు అయిన మేజర్ జనరల్ యదునాథ్‌సింగ్ నేటి ఉదయం గుండెఆగి శ్రీనగర్‌లో చనిపోయారు.

ఆయన భార్యను శ్రీనగర్ తీసుకొని రావడానికి ఇందోర్ నుండి జమ్ముకు ప్రత్యేక విమానం పంపబడింది.

యదునాథ్‌సింగ్ వయస్సు 66. ఆయన ధైర్యానికి మహావీర చక్రము బహూకరించబడింది. రిటైరయినతరువాత మూడేండ్లక్రితం సర్వీసుకమీషన్ అధ్యక్షుడుగా నియమించబడినారు.

ఆచార్యవినోబాభావే మధ్యప్రదేశ్‌లోని బందిపోటు దొంగలున్న ప్రాంతాలలో పర్యటించినప్పుడాయన కూడ ఉన్నారు.

14 వ సంయుక్త వారము
జగపతి పిక్చర్స్ వారి
అన్నపూర్ణ

తా॥ జమున, జగ్గయ్య. రేలంగి, గిరిజ.
శ్రీశాయ్ టాకీస్ బొల్లారం.
రీగల్ హైద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
(Nima) శ్రీనేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
భార్గవీ ఫిలింస్
దేవాంతకుడు

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, యస్. వి. రంగారావు, కె. వి. ఎస్. శర్మ, హేమలత, శాంతారావు, ఏ. వి. సుబ్బారావు, వంగర, పేకేటి.
సంగీతం: అశ్వత్థామ. దర్శకత్వం: సి. పుల్లయ్య.
దీపక్ హైద్రాబాద్ & మిసర్వా సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు మార్కండేయ- వరంగల్. అశోక్ - నిజామాబాద్.
(Nima) —ఈస్ట్ ఇండియా విడుదల.

సేద్యపద్ధతుల్ని మెరుగుపరిస్తే పంటను నాల్గురెట్లు చేయగలం

ఆహార వ్యవసాయసంస్థ మాజీ డైరక్టర్ జనరల్ లార్డ్ బాయ్డ్ ఓర్ ప్రకటన

ఆక్సఫర్డు (ఇంగ్లండు), ఆగస్టు 2

ఆహార వ్యవసాయ సంస్థ మాజీ డైరెక్టర్ జనరల్ లార్డు బాయిడ్ ఓర్ నేడిక్కడిమాట్లాడుతూ బయటిదేశాలనుండి ఎంత సహాయంవచ్చినా పెరుగుతున్న జనాభాను భారతదేశం పోషించలేక పోతున్నదన్నారు. బ్రిటన్ లాటిపశ్చిమ దేశాలలో ఆహారం సమృద్ధిగా ఉంటే ఇండియా యింకా కొరత దేశముగా ఉండి పోయిందని అన్నారు.

భారతదేశంలాటి దేశాలకు ఎక్కువ సహాయం చేయవలసిందిగా ఆయన పశ్చిమదేశాలకు విజ్ఞప్తిచేశారు. ప్రపంచ దేశాలన్నీ సేద్యపద్ధతుల స్థాయిని హెచ్చిస్తే ఆహారోత్పత్తి నాలుగురెట్లు పెరుగుతుంది. ప్రపంచరాజ్యాలు సహకరిస్తే పదేండ్లలో ఆకలిని నిర్మూలించగలమన్నారు. పెరిగిపోతున్న జనాభాకు పందేండ్లవరకూ తిండిపెట్టగలం.

మానవజాతి పరిణామంలో గొప్ప క్లిష్టదశ ఎదురయినదన్నారు. శాస్త్రవేత్తలు కొత్త అవకాశాల నిచ్చారని అన్నారు.

కాంగోలో శాంతిదౌత్యం

భారతీయ వైమానికదళం పటాలానికి రక్షణమంత్రి సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

"భారతీయ వైమానిక దళానికి చెందిన ఈఆఫీసర్‌లు, సిబ్బంది కాంగోకు పోలిసుదళం హోదాలో గాని, మిలిటరీ విధుల నిర్వహణకుగాని వెళ్ళటము లేదు. వారుశాంతిదౌత్యం నిర్వహించడానికి వెళ్ళుతున్నారు" అని కేంద్రరక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణ మీనన్ నిన్న యునైటెడ్ నేషన్స్ సైన్యం లోని భారతీయ వైమానిక పటాలంసిబ్బందిని ఉద్దేశించిప్రసంగిస్తూ అన్నారు. వైమానిక శాఖా ప్రధాని ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ అంతకు ముందు వారిని రక్షణ మంత్రికి పరిచయము చేశారు.

రక్షణమంత్రి కాంగోలో ప్రస్తుత పరిస్థితి ఎలా యేర్పడిందీ వివరించి ఈ పటాలం కాంగోలో యునైటెడ్ నేషన్సు సైన్యంలో ఎందుకు చేరబోతోందీ సంగ్రహముగా తెలియ జేశారు. కాంగోకు శాంతిదౌత్యం నిర్వర్తించడానికి వెళ్ళుతున్నారనీ, అక్కడి స్వతంత్రి ప్రజలతో సత్సంబంధాలను, సామరస్యాన్ని నెలకొల్పుకోడంకోసంవెళ్తున్నదనీ మంత్రిఅన్నారు.

భారతదేశం నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాధ్యతలను పురస్కరించుకొని వారికి పని అప్పగించబడిందనీ, భారతీయ సైనికులు ఇదివరలోఅనేక సందర్భాలలో విదేశాలలో ప్రశంసనీయంగా పనిచేశారనీ, అలాగేఇప్పుడు కాంగోకు వెళ్ళుతున్న భారతీయ వైమానికదళం పటాలం కూడా తమ కర్తవ్యనిర్వహణతో పాటు సత్ప్రవర్తనతో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేయగలరని తానువిశ్వసిస్తున్నాననీ రక్షణ మంత్రి అన్నారు.

వింగ్ కమాండర్ కె.ఎల్. సూరి ఈపటాలానికి నాయకత్వం వహిస్తున్నారు. యునైటెడ్ నేషన్సుకుచెందిన సి-119 పాకెట్ విమానాల చోదన సంరక్షణ నిమిత్తం భారత ప్రభుత్వం వారిని కాంగోపంపించినది భారతీయ వైమానిక దళానికి చెందిన ఒక పూర్తి పటాలాన్ని సమితి సైన్యాలతో కలిసి ఈ విధులు నిర్వర్తించడానికి పంపడం ఇదే ప్రథమం. ఇదివరలో భారతీయ వైమానిక దళానికి చెందిన ఆఫీసర్లు, వైమానికులు విదేశాలకు పరిశీలకులుగాను, భారతీయ పటాలాలలో సభ్యులుగాను మాత్రమే వెళ్ళారు.

అంతరపూర్వం వైమానిక శాఖా ప్రధాని ప్రసంగిస్తూ వారిలో ప్రతి ఒక్కరూ భారతదేశం యొక్క భారతీయ వైమానికదళం యొక్క రాయబారులనీ, భారతదేశంయొక్కవైమానికదళంయొక్క పేరుప్రతిష్ఠలు, పూర్తిగా వారి వ్యక్తిగత ప్రవర్తన మీదనే ఆధారపడి ఉంటాయనీ అన్నారు.

ఈపటాలం పాలం విమానాశ్రయమునుంచి నిన్న సాయంత్రము భారతీయ వైమానిక దళము తాలూకు పాకెట్ విమానములో కాంగోకు బయలుదేరి వెళ్ళింది.

ఫార్మోజా వరదలకు 24 గురి దుర్మరణం

తైపే, ఆగస్టు 2

మధ్య ఫార్మోజాలో వరదలకు 24 గురు చనిపోయారు. ఒక వ్యక్తి కనిపించడంలేదు. బాధితప్రాంతాలనుండి 20,000 మంది కాందిశీకులు బయలుదేరారు. తంతి తీగలు తెగిపోయినవి

అంధుల ఉపయోగానికి మాట్లాడే పుస్తకం

లండన్, ఆగస్టు 2

అంధులకు పుస్తకాలను చదివి వినిపించే టేప్ రికార్డర్‌ను లండన్‌లోని రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ దిబ్లైయిండు తయారుచేసింది. ఇటువంటివి అయిదారువేల రికార్డర్లను విదేశాలలోని అంధుల సహాయ సంఘాలకు ఈ సంఘం సప్లయిచేయగలదు. ఇందులో అరంగుళం టేప్ వాడుతారు. ఒక్కొక్క టేప్‌మీద 18 చారలుంటవి. ఒక్కొక్కచార 70 నిమిషాలు గ్రామఫోన్ రికార్డు వినిపిస్తుంది, ఒక చార పూర్తికాగానే తొత్తాముబత్తి తేఇంకొక చారమీద "పాఠం" వినిపిస్తుంది. ఈ యంత్రంమీద దాదాపు ఇరవైగంటల నేపు అంధులకు పాఠాలు వినిపించవచ్చు. ఇతరుల సహాయం అంతగా అవసరంలేకుండా అంధులే వినవచ్చు.

ఉపాధ్యాయుల క్రమతగ్గించే పరికరం

పాఠశాలల్లో లెక్కలునేర్పే ఉపాధ్యాయులక్రమ కొంతతగ్గించే పరికరమొకటి ఇంగ్లండ్‌లోని వెర్సినల్ వైట్లీ కాలేజి పరిశోధనాలయంలో తయారయినది. రేఖాగణితం (జామెట్రీ) చెప్పేప్పుడు ఓచేత్తో స్కేలూ, ఇంకోచేత్తో సీమసున్నం ముక్కా పట్టుకుని అవస్థపడ నవసరంలేదు స్కేలూ, కంపాస్, సెట్ స్క్వేర్ వంటివన్నీ యీపరికరంలో అమర్చారు. భూమికి సమాంతంగా ఉంటుంది. పైన వివరించిన పరికరాలను అందులో ఉంచే నల్లబల్లమీద ఖచ్చితంగా బొమ్మ గీయవచ్చు. నల్లబల్ల వెనకాలనే దీనిని అమర్చుతారు.

గోదావరిలో లాంచి ప్రమాదం

ఎ. పి. సి. సి. అధ్యక్షుని సంతాపం

హైద్రాబాద్, ఆగస్టు 2

గత శనివారం గోదావరి నదిలో సంభవించిన లాంచి ప్రమాదానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి తన హృదయ పూర్వక సంతాపాన్ని నేడు తెలిపారు. ఆ ప్రమాదంలో 21 మంది తమ ప్రాణాలను కోల్పోయారని లాంచితోసహా వేల రూపాయలు విలువచేసే సామగ్రి మునిగిపోయినది. ఆ సామగ్రిజాడ యిప్పటికీ తెలియలేదంటూ, ప్రభుత్వం ఈ విషయంలో తగు శ్రద్ధవహించి ప్రమాదానికి గురైనవారి కుటుంబాలకు త్వరలో సహాయాన్ని అందజేస్తుందని తాను ఆశిస్తున్నానని శ్రీ రెడ్డి తెలిపారు. ఆయన తన తీవ్రసంతాపాన్ని చనిపోయినవారి కుటుంబాలకు తెలిపారు.

లాంచిగాని, శవాలుగాని యీవేళ సాయంత్రం వరకూకూడా అంతు చిక్కలేదు.

తంతితపాలా ఉద్యోగుల సంక్షేమ నిధి

త్వరలో నెలకొల్పబడుతుందని లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2

రవాణా, కమ్యూనికేషన్స్‌మంత్రి డా॥ పి. సుబ్బరాయన్ నేడు లోకసభలో శ్రీ తారిక్ ప్రశ్నకు జవాబిస్తూ తంతి తపాలా ఉద్యోగులకు సంక్షేమనిధి త్వరలో నెలకొల్పబడుతుందన్నారు.

ప్రభుత్వం ఏటా యీనిధికి 3 ఏండ్ల వరకూ రు. 7లక్షలచొప్పున యిస్తుంది. యజమానులుకూడ నెలకు 15 నయాపైసలనుండి రు. 5 వరకూ యిస్తారు. ఈనిధి ఉద్యోగులకు సౌకర్యాలు కలిగించి క్రీడల్ని నిర్వహించడానికి వినియోగించ బడుతుందన్నారు.

రష్యాలో టాల్‌స్టాయ్ రచనల ప్రచురణ

మాస్కో, ఆగస్టు 2

మహారచయిత టాల్‌స్టాయ్ 50వ వర్ధంతి సందర్భంగా ఆయన రచనలు 20 సంపుటాలలో సోవియట్ దేశంలో ప్రకటింపబడుతున్నాయి.

ఇదేసందర్భంలో టాల్‌స్టాయ్ సమకాలికుల "స్మృతులు" కూడా ప్రకటింపబడుతున్నాయి.

రష్యన్ రచయితలతో టాల్‌స్టాయ్ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రచురించటానికి గూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రాష్ట్రపతికి నల్లజండాలు

కూడదని కజగంకు కామరాజ్ విజ్ఞప్తి

టుటికోరిన్, ఆగస్టు 2

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ గతరాత్రి యిక్కడొక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి తమిళనాడులో పర్యటించే నిమిత్తం యిక్కడికి వస్తున్న రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్‌కు నల్లజండాల ప్రదర్శన జరుపాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్‌కు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో హిందీ వ్యతిరేకతను ప్రదర్శించాలంటే రాష్ట్రమంతటా రాష్ట్రపతి కార్యక్రమాలలో పాల్గొనవలదని ప్రజలకు విజ్ఞప్తిచేయవచ్చునని కజగానికి కామరాజ్ విజ్ఞప్తి చేశారు.

కజగం విజ్ఞప్తిపై రాష్ట్రపతి సందర్శించే పట్టణాలకు యితర గ్రామాల ప్రజలు రాకుంటే ఆయన ప్రసంగించే సభలలో జనసమూహం లేకపోతే ప్రజలు కజగం మాట వింటారని అవగాహన చేసుకొంటామని కామరాజ్ అన్నారు

విధానాలను రాష్ట్రపతి రూపొందించరు. ప్రభుత్వం రూపొందిస్తుంది. ఇక్కడి ప్రభుత్వ విధానాలకు మద్రాసు ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. అందువలన కజగం హిందీ వ్యతిరేక విధానాన్ని శాసన సభలో ప్రయత్నించి అక్కడ విఫలమయితే ఎన్నికలలో ప్రయత్నించాలని కామరాజ్ అన్నారు.

అమెరికా నుండి 170 లక్షల టన్నుల ధాన్యం

సెప్టెంబరునుండి దిగుమతి ప్రారంభమవుతుందట

న్యూఢిల్లీ, ఆగస్టు 2

అమెరికానుండి 170 లక్షలటన్నుల తిండిగింజల్ని సెప్టెంబరు నుండి దిగుమతి చేసుకోవడం ప్రారంభమవుతుందని ఆహారశాఖఉపమంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ నేడులోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

నౌకలలో ఆ తిండి గింజల్ని తేవడంలో యెట్టి ఇబ్బందులూ ఉండవనీ ఆయన అన్నారు.

అమ్మకం పన్ను సలహా సంఘ సభ్యులకు విందు

విజయవాడ, ఆగస్టు 2

అమ్మకంపన్ను సలహాసంఘ సభ్యులుగా ఎన్నికైన శ్రీయుతులు చెరుకూరి అంజయ్య, సుంకర వీరబ్రహ్మాం రైల్వే వినియోగదార్ల సలహా సంఘములో సభ్యుడుగా నియమించబడిన శ్రీ అడుసుమిల్లి సుబ్బారావు గార్ల గౌరవార్థం నిన్న రాత్రి విజయవాడ మిల్లర్లు విందుచేశారు. శ్రీ కోనేరు రామయ్య అధ్యక్షతవహించారు శ్రీ పొట్లూరి గోపాల కృష్ణయ్య అభినందనలు తెల్పారు.

ఇండో-పాక్ కాల్వ నీటి వివాదం

త్వరలో పరిష్కారం కాగలదని మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఇండో-పాకిస్తాన్ కాలువనీటి వివాదం పరిష్కారం కాగలదనీ ఒప్పందం త్వరలో కుదరగలదనీ కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం నేడు లోకసభలో ఒక ప్రకటన చేస్తూ అన్నారు.

వాషింగ్టన్‌లో ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధివర్గాల మధ్య ప్రపంచ బ్యాంక్ ఆధ్వర్యంలో జరుగుతున్న చర్చలు త్వరలో పూర్తి కాగలవన్నారు. చర్చలు ముగిసిన తరువాత మరో ప్రకటన చేయగలమన్నారు.

10470 మంది అకాలీల అరెస్టు

చండీగఢ్, ఆగస్టు 2

పంజాబీ సూబా ఉద్యమం సందర్భంగా ఇప్పటికి 10470 మంది అకాలీలు అరెస్టయినట్లు అధికార అంచనాలవల్ల తెలుస్తున్నది.

రోగాలనుండేగాకమందులనుండి కూడా ప్రజల్ని దూరంచేయాలి

అల్లోపతివైద్యవిధానమే ఉత్తమమైనదని కేంద్రారోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ వివరణ

జయపూర్, ఆగస్టు 2

కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడిక్కడ జయపూరు ఆయుర్వేదకళాశాల నూతనభవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రజల్ని రోగాలనుండేగాక మందులనుండి కూడ దూరం చేయగల వైద్యవిధానమే విజయవంతంగా నిలుస్తుందన్నారు.

వివిధ వైద్యవిధానాలమధ్య వాదవివాదాలు విచారకరమన్నారు. ఆయుర్వేద వైద్యులు మంకు పట్టులు పిడి ఆధునిక వైద్యవిధానంలోని మంచిని గ్రహించాలన్నారు.

మూలపాతిపదికవిషయమై ఆయుర్వేద విధానం యింతవరకూ యితర విధానాలను మించి ఉన్నదని శ్రీ కర్మార్కర్ అన్నారు. అది చికిత్స కంటె నిరోధానికే ఎక్కువ ప్రాధాన్యాన్నిస్తుంది.

ఈ జయపూర్ ఆయుర్వేద కళాశాల ఒక శతాబ్ది కాలంనుండీ నడుపబడుతున్నది.

రాష్ట్రవార్తలు

జహీరాబాదు

జూలై 29 న పశు వైద్యశాల నూతనభవనానికి మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు శ్రీరాంరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం రు. 42,000 ఖర్చుతో నిర్మించబడింది. జిల్లా వెటరినరీ ఆఫీసర్ శ్రీ పురుషోత్తమరావు యీ సందర్భములో ప్రసంగిస్తూ పశువైద్య శాఖ పనిచేస్తున్న విధానాన్ని వివరించారు.

ఇక్కడ యిటీవల నెలకొల్పబడిన బేసిక్ శిక్షణ కేంద్రంలో ఉర్దూ, కన్నడ మీడియంలు గల విద్యార్థులకుప్రవేశం ఇవ్వబడలేదు. జహీరాబాద్ పాఠశాలలో మాత్రం కన్నడ, ఉర్దూ బోధనా భాషలున్నవి.

వరంగల్

గత ఆరు మాసాలుగా తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు, హిందీ భాషలలో జరిగిన రాష్ట్ర సంక్షేమ కేంద్రాల వయోజన విద్యా తరగతులలో 3926 గురు కార్మికులు పాల్గొన్నారు. 5918 మంది స్త్రీలకు కుట్టు పనిలో శిక్షణ యిచ్చారు. ఆటల పోటీలలో 19,295 గురు పాల్గొన్నారు.

మహబూబ్‌నగరం

కలక్టర్ శ్రీ శంకర గురుస్వామి గతవారములో జరిగిన జిల్లా పరిషత్తు స్థాయీ సంఘ (వ్యవసాయ) సమావేశంలో ప్రసంగిస్తూ తిండిగింజల కొరత ఏమీ లేదనీ, వినియోగదార్లు ఎట్టి యిబ్బందీ లేకుండా బజారులో వస్తువుల్ని కొనవచ్చుననీ అన్నారు. 1446 బస్తాల చక్కెర కోటా పంపిణీ చేయబడిందన్నారు. కడ్తల్ కైతూరులలో పశువైద్యశాలలు నెలకొల్ప బడుతాయన్నారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీ ఎస్. వెంకయ్య వ్యవసాయ కార్యక్రమాన్ని వివరించారు.

మేడ్‌చల్‌లో జరుగుతున్న ట్రాన్సుఫర్లు

నిరోధించాలని అధికార్లకు ఉపాధ్యాయ సంఘ విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 2

ప్రభుత్వోపాధ్యాయుల సంఘ హైద్రాబాద్ జిల్లాశాఖ కార్యవర్గం ఒక తీర్మానంలో మేడ్‌చల్ పంచాయితీ సమితి ప్రాంతంలో ఉపాధ్యాయుల మామూలు బదిలీలను నిరోధించాలని అధికారులు కోరబడినారు.

ప్రస్తుతం బదిలీలు ఎక్కువగా జరుగుతున్నందుకు ఆందోళన వ్యక్తపరచబడింది.

ఉపాధ్యాయుల వేతనాల స్కేల్సును పునః పరిశీలించి కేంద్ర మరియు మద్రాసు పే కమీషన్ల సిఫార్సుల దృష్ట్యా తక్కువ వేతనం వచ్చే ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలని మరో తీర్మానంలో కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది

శ్రీ ఎం సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. (పి.టి ఐ.)

ఫిజో కార్యకలాపాలు

ఆగస్టు 4న నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2

నాగ విప్లవనాయకుడు ఎ. జడ్. ఫిజో కార్యకలాపాల్నిగురించి లోకసభలో కొందరుసభ్యులువేసినప్రశ్నకు ప్రధాని శ్రీ నెహ్రూ ఆగస్టు 4న వివరణాత్మకంగా ప్రకటనచేస్తారు.

మెట్రిక్యులేషన్ పరీక్షలో పయివేటుగా కూర్చునే అవకాశం

హరిజన, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు కల్పించాలని రాష్ట్రపతికి మెమోరాండం

హైద్రాబాద్, ఆగస్టు 2

హరిజన వెనుకబడిన తరగతుల పిల్లలు ఒక ఉపాధ్యాయునివద్ద చదువుకొని ప్రైవేటుగా మెట్రిక్యులేషన్ పరీక్షకు కూర్చునే అనుమతి యివ్వవలసినదంటూ ఆంధ్ర ప్రదేశ్ అఖిల వెనుకబడిన తరగతుల సమాఖ్యవారి ఒక ప్రతినిధివర్గం నేడు భారతఅధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్‌నుకలిసినప్పుడు ఒక సూచన చేసినది.

శ్రీయుతులు శివశాస్త్రం, అరిగె రామస్వామి ఎం. ఎల్. ఏ., ఉస్మాన్ బిన్ సాలె, శివరావు. రెవరెండ్, సి. హెచ్. లూకలతో కూడిన ఈప్రతినిధి వర్గానికి శ్రీ ఎస్. నాగప్ప మాజీ ఎం. పి. నాయకత్వంవహించారు. ప్రస్తుతం ప్రతివిద్యార్థి మెట్రిక్యులేషన్ వరకు చదువుకునేందుకు ప్రభుత్వం వెయ్యి రూపాయలు ఖర్చుచేస్తున్నదని డా॥ రాజేంద్రప్రసాద్‌కు సమర్పించిన మెమోరాండంలో వారు పేర్కొన్నారు. ఇందుకుమారుగా విద్యార్థి ఉత్తీర్ణుడవుతే వెయ్యిరూపాయలు, పరీక్షలో తప్పిపోతే 5వందల రూపాయలు ఉపాధ్యాయునికి యివ్వవచ్చునన్నారు. తప్పినవిద్యార్థి మళ్ళీపరీక్షలో కూర్చుని ఉత్తీర్ణుడవుతే మొదట అపిన 5వందలను ఆఉపాధ్యాయునికి యివ్వాలన్నారు. ఈపథకాన్ని అమలు జరుపుటవల్ల విద్యార్థి బాగోగులకై ఉపాధ్యాయుడు చాలశ్రద్ధచూపుటకు ప్రోత్సాహముండగలదని ఆమెమోరాండంలో పేర్కొన్నారు. ఈవిధానాన్ని అనుసరించుటవల్ల ప్రభుత్వానికి పెద్దమొత్తం మిగులుబాటు కాగలదన్నారు.

ప్రభుత్వం ఉద్యోగాలిచ్చేప్పుడు పాటించబడుచున్న రిజర్వేషన్ సిద్ధాంతం వారికి ప్రమోషన్‌లు యిచ్చేప్పుడుకూడ పాటించబడాలని కూడ ఆమెమోరాండంలో సూచించబడినది. హరిజనులకు గిరిజనులకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రాతినిధ్యమివ్వబడినట్లే ఇతరరాష్ట్రాలలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో వారికి తగు ప్రాతినిధ్యమివ్వబడాలన్నారు. హరిజనులకు, గిరిజనులకుకల్పించిన విద్యాసౌకర్యములే కైస్తవమత మవలంబించినవారికి వర్తింపచేయాలని అందులో కోరబడినది.

హైద్రాబాదు, విజయవాడ రేడియో కేంద్రాలు

కార్యక్రమాల సలహాసంఘం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఆకాశవాణి హైద్రాబాదు, విజయవాడ కేంద్రాల సంయుక్త కార్యక్రమ సలహా సంఘ సభ్యులుగా యీ క్రిందివారిని రెండేళ్ళపాటు నియమించారు:—

శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి (అనంత విజయ. హైద్రాబాదు), శ్రీ వల్లూరి బసవరాజు (జనరల్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, హైదరాబాదు), శ్రీ దంటు భాస్కరరావు (కార్యదర్శి ఆంధ్రసాహిత్య పరిషత్తు కాకినాడ), శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు (కాటూరు, కృష్ణాజిల్లా).

అమెరికానుండి ధాన్యం దిగుమతి ఏర్పాట్లు

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2

అమెరికాతో కుదుర్చుకున్న ఆహార ఒప్పందం ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కోడానికి గాను భారత నౌకాయానాన్ని విస్తరింపజేసే ప్రశ్నను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని షిప్పింగ్ మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

జాతీయ షిప్పింగ్ బోర్డుఅధ్యక్షుడు ఈవిస్తరణను సూచించాడు. భారత నౌకలు ఎన్ని తిండిగింజల్ని తేవాలో ప్రభుత్వం నిర్ణయించలేదన్నారు. అది లభించే నౌకలసంఖ్యనుబట్టి ఆధారపడి ఉంటుంది.

ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ జోక్యం కలిగించుకొని 50 శాతం ధాన్యం అమెరికా నౌకలలో వస్తుందనీ, మిగిలిన 50 శాతాన్ని భారతనౌకలు తీసుకొని రావలని ఉంటుందనీ అన్నారు.

స్థానికవార్తలు

ఖైరతాబాద్ యువసమాజము ఆధ్వర్యంలో నిన్న శ్రీ ఏ. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశములో స్థానిక సాంఘిక, సాంస్కృతిక, విద్యారంగాలలో కృషి సల్పుటకు ఈదిగువవారితో కూడిన ఒక సంఘాన్ని యేర్పాటుచేశారు. వారు శ్రీయుతులు:- టి. నీలకంఠం, బి. మీనారావు, పి శంకరరావు, మల్లయ్య, యాదయ్య.

స్వతంత్రపార్టీ ప్రాంతీయ సంఘం జంటనగరాలు, తెలంగాణా కొరకు రంగాభవన్‌లో రోజూసాయంత్రం 5 నుండి 8 గంటలవరకు పని చేయును. ఈకార్యాలయ ఇన్‌చార్జిగా శ్రీ ఎ. జె. దీక్షిత్ వ్యవహరిస్తారు.

స్వాతంత్ర్యదినవసం సందర్భంగా ఆగస్టు 15 వ తేదీన ఉదయం 7-30 గంటలకు గాంధీభవన్‌లో ఏ.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీనూకల నరోత్తమరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసెదరు. అదేసందర్భంలో ఆయన కాంగ్రెస్ సేవాదల్ వారి వందనంస్వీకరిస్తారు.

కేంద్రప్రభుత్వ సమాజఖికాస సహకార మంత్రిత్వశాఖ డైరెక్టర్ శ్రీ పి ఎం. మత్తాయి మొన్న ఇచ్చటికి వచ్చారు. ఆయన మేడిచల్ బ్లాకును సందర్శించి అబ్లాక్ ఇన్‌చార్జి మరియు పరిశ్రమలశాఖ సంయుక్త డైరెక్టర్ అయిన డా॥ఆర్. వి రావుతో చర్చించారు.

నారాయణగూడ వై.ఎం.సి.ఏ లో ఆగస్టు 6 వ తేదీన సాయంత్రం 6-30 గంటలకు, విక్కుచమన్‌లాల్ ఉపన్యసించెదరు. ఈసభకు గవర్నర్ శ్రీ ఖిమసేన్ సచార్ అధ్యక్షత వహించెదరు.

రాష్ట్రపతి విందు

సికింద్రాబాద్, ఆగస్టు 2

ఈసాయంత్రం రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి నిలయములో అల్పాహారవిందు కావించారు. గవర్నర్ దంపతులు, ముఖ్యమంత్రి దంపతులు, పలువురు మంత్రులు, న్యాయమూర్తులు, ఎం ఎల్ ఏలు, ఎం. ఎల్. సిలు, ప్రముఖాధికారులు, పుర ప్రముఖులు విందుకు హాజరయ్యారు తరువాత ఖవాలీ కార్యక్రమం జరిగింది.

ఇండో-అరబిక్ రిపబ్లిక్ స్నేహ సంఘం ప్రతినిధివర్గం శ్రీతహేర్ అలీ ఖాన్ (సంఘాధ్యక్షుడు) నాయకత్వాన నేడు రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను కలిసినది. శ్రీయుతులు అహమదలీఖాన్ (ఎం.ఎల్.ఏ), జమాల్ అహమద్, శ్రీమతి ఖతీజాఆలం ఖుర్షీదీలు ఈ ప్రతినిధివర్గంలో కలరు. "ఇండుఅర్" ప్రతులను రాష్ట్రపతికి వారు సమర్పించారు. పంచశీల యెడల ఈసంఘం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

తప్పి పోయినది

మంగళవారమునాడు, కోఠి నయాపూల్ మధ్య ఒక రెండు సంవత్సరముల పామేరియన్ కుక్క పిల్ల - బంగారపు రంగు, నల్లని కళ్లు, ముక్కు, తెల్లని తోక-కలది తప్పిపోయినది. ఈ కుక్క విషయమై ఎవరికైనను ఎటువంటి సమాచారము తెలిసిన యెడల, శ్రీ మెహతా, ఫోన్, నెం, 4601 & 3225 తో సంప్రదించవలసినది. కనుగొనిన వారు తగు రీతిన బహూకరింపబడుదురు,

అమ్మకం ప్రకటన

సెంట్రల్ చాందా, సౌత్ చాందా, రాజూర, ఈస్టుచాందా మరియు వెస్టుచాందా ఫారెస్టు డివిజనుల యొక్క స్టాండింగ్ కోప్స్, నిల్వయున్న వస్తువులు, డిపోలాట్లను వెస్టు చాందా డివిజనల్ ఆఫీసు హాలు చాందా యందు దిగువ క్రమము ప్రకారము 1960 ఆగస్టు 8 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ప్రతిరోజు ఉ॥ 11-00 గం॥ బహిరంగ వేలములో అమ్మబడును.

1. సెంట్రల్ చాందా ఫారెస్టు డివిజన్.
2. సౌత్ చాందా ఫారెస్టు డివిజన్.
3. రాజూరా ఫారెస్టు సబ్ డివిజన్.
4. ఈస్టు చాందా ఫారెస్టు డివిజన్.
5. వెస్టు చాందా ఫారెస్టు డివిజన్.

పైన పేర్కొనబడిన క్రమము ప్రకారము విభజించి, అమ్మకము జరుపబడును. ఒక డివిజన్ అమ్మకము పూర్తయిన వెంటనే తరువాత డివిజన్ అమ్మకముజరుగును.

కొనదలచినవారు అమ్మకపు జహీర్‌నామ మరియు ఇతర వివరములకు సంబంధించిన డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్లతో సంప్రదించవచ్చును.

చాందా
22-6-60

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, సెంట్రల్ చాందా డివిజన్.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, సౌత్ చాందా డివిజన్.

సబ్ డివిజనల్ ఫారెస్టుఆఫీసర్, రాజూరా సబ్ డివిజన్.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, చాందా డివిజన్.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, చాందా డివిజన్.

ఇండో-చైనా సరిహద్దు విషయమై చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

చైనా-భారత సరిహద్దువిషయమై వాస్తవ వివరాలు పరిశీలించడానికి పెకింగ్‌లో జరిగిన ఇండో-చైనా అధికారుల సమావేశములో పాల్గొన్న భారత ప్రతినిధివర్గం మొదటి దశ చర్చలు ముగియడంతో నేడు న్యూఢిల్లీకి తిరిగివచ్చారు. రెండోదశచర్చలు ఈనెల మధ్యలో ఇక్కడ జరుగుతాయి.

అతనివంక చూడు

అతనిముక్కు దురదపెట్టును లేదా గొంతు జలుబుచేయును.

అతడు ప్రక్కమీద కూర్చుండును లేదా కిటికీవైపు పరుగెత్తును.

అతడు శ్వాస నిర్బంధము ను అనుభవిస్తూ ఊపిరికై ఎగరోజును.

అతని శ్వాస పొట్టిది, శీఘ్రమైనది.

అతని ఉచ్ఛ్వాసకఠినము, దీర్ఘము. దగ్గునప్పుడు చెమర్చును. అతని పెదవులు పాలిపోయినవి.

అతని ముఖము ఒక చరిత్ర చెప్పును.

అదిఉబ్బసము

మూర్తీభవించిన జాలి మరియు అదుర్దా, కన్నీరు చాల అగాధమైనట్లు దీనిని ఆశ, సంతోషము కలుగునది చేయుము.

నవరత్నకల్ప

సేవించుడు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

దివాన్ దేవిడీవద్ద వేలం అమ్మకము

1960 ఆగస్టు 7 వ తేదీ ఆదివారము ఉ॥ 10-00 గం॥

హైద్రాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, మేనేజింగ్ ఏజంట్ల ఉత్తరువు ప్రకారము.

ట్రయిలర్‌తో ట్రాక్టరు; చెవర్‌లెట్ మరియు డాడ్జు మోటార్ లారీలు, రెడ్‌ఫోర్డు టాంకర్, జి. ఇ. సి. జనరేటర్, "ఒనాన్" ట్రాలీ కాబర్సు ఇంజన్, పంపుతో జనరేటరు, స్టాండ్ మరియు స్టాఫ్‌తో ఫిడొలైట్; ఆటోమాటిక్ గ్రిండర్సు వెల్డింగ్ రాడ్లు, లెవెలింగ్ పరికరములు, మనిలా రోప్ హోస్ పైపు లారీలు మరియు జీపుల భాగములు, ఎయిర్ హోస్ పైపు 1", జి. ఐ. పైపు మరియు చాల యితర ఉపయోగకర వస్తువులు, దేవిడీలయొక్క జీసివేయబడినట్టి నిర్మాణపు వస్తువులు, కబ్బుదూలములు, రాఫ్టర్లు, తలుపులు, కిటికీలు, పెద్ద సైజులలో ఇనుప తలుపులు, గర్డరులు. మంగళూరు పెంకులు మరియు చాల యితర నిర్మాణపు వస్తువులు, బియ్యపుమిల్లు పరికరములు, ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్లు, ఇంగ్లీషు టైప్